ఆరోగ్యమార్గ ప్రకాశకథ

Madras, 1916

Record no. 502

Ārōgyamārgaprakāśakatha

Madras, 1916

Record no. 502

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

ఆరోగ్యమార్గప్రకాశకథ : ఈ ఆరోగ్యబోధిని ప్రథమపాఠశాలలలో చదువు బాలురకుపయోగమునకుగాను సులభశైలిలో వ్రాయఁబడి ఇండియాలో అనుభవముగల వైద్య శిఖామణులచే అంగీకరింపఁబడినది.- Madras : Macmillan and Co., Limited, 1916.

2 volumes :ports. ;18 cm.

Record no. 502

Ārōgyamārgaprakāśakatha : Ī ārōgyabōdhini prathamapāṭhaśālalalō caduvu bālurakupayōgamunakugānu sulabhaśaililō vrāyam̐baḍi Iṃḍiyālō anubhavamugala vaidya śikhāmaṇulacē aṃgīkarimpam̐baḍinadi.- Madras : Macmillan and Co., Limited, 1916.

2 volumes :ports. ;18 cm.

Record no. 502

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

ఆరోగ్యమార్గప్రకాశకథ

మొదటి పుస్తకము

ఈ ఆరోగ్యబోధిని

ప్రథమపాఠశాలలలో చదువు

బాలురకుపయోగమునకుగాను సులభశైలిలో

వ్రాయఁబడి

ఇండియాలో అనుభవముగల

వైద్యశిఖామణులచే

అంగీకరింపఁబడినది

MACMILLAN & CO., LIMITED

MADRAS, BOMBAY, CALCUTTA AND LONDON

1916

4½ Annas.] [వెల, ౪½ అణాలు.

విషయసూచిక.

మొదటి భాగము.

రెండవ భాగము.

ఆరోగ్యమార్గప్రకాశకథ

మొదటి భాగము.

పాఠము 1.



రాజుయొక్క దర్బారు.

హిందూదేశమునందు ఒక రాజుండెను. అతడు ఒక సుందరమైన రాజ్యమును పాలించుచుండెను. అతడు న్యాయమైన ప్రభువు. తన ప్రజలయందు దయగలవాడు. వారు క్షేమముగనుండుటకును, సౌఖ్యముగనుండుటకును ఆ రాజు ఎల్లప్పుడు ఏదైనను మేలుచేయ ప్రయత్నించుచుండెను. అందుచే జనులందఱు అతనిని మిక్కిలి ప్రేమించుచుండిరి.

ఆ దేశమునందు మంచి నీటివసతి గలదు. భూమి మిక్కిలి ఫలవంతముగ నుండెను. మంచి పంటలు పండుచుండెను. అచ్చట అందమైన పశువులమంద లనేకములుండెను. మేతకు విశేషము పచ్చికయు ఉండెను.

అయినను, అచ్చటి జనులు ఎప్పుడును రోగములవలన ఎక్కువగ కష్టపడుచుండిరి. అందువలన రాజు తరచుగ దుఃఖముగనుండెను. నీళ్లవిరేచనములవలన చాలమంది చనిపోవుచుండిరి. కొన్ని సంవత్సరములకు ఒకసారి కలరా సంభవించి, దానివలనకూడ అనేకులు చనిపోవుచుండిరి.

ఒకనాడు ఆ రాజు దర్బారు జరుపుచుండెను. అతని మంత్రియు, ఇతర ఉద్యోగస్థులును, వారివారికి తగిన స్థలములందు కూర్చుండిరి. అప్పుడా రాజు మంత్రినిఁజూచి, "ఈ దేశమందలి రయితులు ఏమియును తెలియనివారు. రోగములనుండి తప్పించుకొనుటకు ఏమి చేయవలెనో వీరికి తెలియదు. రోగములన్నియు కర్మమువలన గలుగునని వీరు తలచెదరు. అట్లు చనిపోవుట విధియందురు. నేను దేవునికి విధేయతగల సేవకుఁడనే. దేవుని ఇష్టప్రకారము నడుచుకొనుటకు సిద్ధముగానున్నాను. అయితే రోగములవలన నీ జనులు విశేషముగా చనిపోవుట దేవుని ఇష్టమని నేను తలపను. ఆకలివలన జనులు చనిపోవుట లేదు. ఆకలివలన చచ్చుట మా కర్మమని చెప్పరు. కష్టపడి వారి పొలములను వారు సాగుబడి చేసికొందురు. కష్టపడనియెడల వారికి ఆహారములేక చనిపోదురు. ఆకలి

వలన చావకుండుటకు తాము ప్రయత్నించుట దేవుని ఇష్టమైనయెడల రోగములవలన చావక తప్పించుకొనుటయు ఆయన ఇష్టముగానుండును.

(తర్వాత, కొలువునందున్న యుద్యోగస్థులను జూచి) మన ప్రజలు రోగములనుండి తప్పించుకొనుటకు ఏమి చేయవలెను? నాకు ఆలోచన చెప్పుఁడు" అని చెప్పెను.

కొంతసేపు అందఱును ఊరకుండిరి. ఏమి చెప్పుటకును ఒకరికైనను తోచలేదు. తుదకు ఒక వర్తకుఁడు లేచి నిలచెను. అతడు భాగ్యవంతుఁడు. ఆ యూరి గొప్పవారిలో అతడొకడు. సభనుజూచి అతఁడు ఇట్లని చెప్పెను:—

రాజుగారు ఉత్తరువును ఇచ్చినయెడల ఒకటి రెండు సంగతులను చెప్పెదను.

రాజు:—చెప్పుము.

వర్తకుఁడు:—రాజా! ఈ విషయమున తమరు చెప్పినది నిశ్చయము. వ్యాపారముకొరకు నేను అనేక దూరదేశములకు పోయియుంటిని. నేను ఒక సంగతిని కనిపెట్టినాను. అనేక దేశములందు చట్టముల నేర్పఱచియున్నారు. వాని ప్రకారము జనులు నడుచుకొనుటవలన కలరా, జ్వరము, నీళ్లవిరేచనములు, గ్రహణివిరేచనములు, బొబ్బరోగము, మశూచికము మొదలగు రోగములు ఇంచుమించుగ నశించినవి.

రాజు:—ఆ విధులు వేనిని గుఱించినవి?

వర్తకుఁడు:—దేహమును ప్రతిదినము కడుగుట; తొడుగుకొను బట్టల శుభ్రముగా నుంచుకొనుట; ఆహారమునకు ఉపయోగించు వస్తువుల పరిశుద్ధముగానుంచుట; వంట విషయములలో శుభ్రముగానుండుట; త్రాగెడు నీటిని, త్రాగెడు పాత్రములను, మురికిలేక యుంచుకొనుట; ప్రతిదినమును దేహపరిశ్రమముచేయుట; మొదలగు విషయముల గుఱించిన విధులే యవి.

మంత్రి:—(లేచి నిలుచుకొని) మతసంబంధమగు విధులను అనుసరించి జనులు ఎవరి నిర్బంధములేకయే నడచుకొనుచుందురు. మీరు చెప్పిన విధులుగూడ అదేప్రకారము జనులు నడుచుకొన తగినవని నాకు తోచుచున్నది. పరిపాలనకొఱకు రాజులు చట్టముల ఏర్పాటుచేయుచున్నారు గదా! ఆ దేశపు రాజులు దేహారోగ్యమునకై ఏర్పాటు చేసిన చట్టములేవైన ఉన్నవా?

వర్తకుఁడు:—అటువంటి విధులనేకములున్నవి. వానిలో ఇండ్లు కట్టుటను గుఱించినవి కొన్ని. ఇండ్లు తేమలేక పొడిగానుండవలెను; వెలుతురుగలవిగను, మంచిగాలి బాగా వచ్చునట్లును ఉండవలెను. ఇండ్లు విశాలముగ నుండవలెను; పరిశుభ్రముగ నుంచదగినవిగను ఉండవలెను. ఇండ్లనుండియు, గ్రామములనుండియు మురికిని ప్రతిదినమును తొలగించుటకు వేరు విధులున్నవి. దినదినము రాజవీధులను, సంతచావళ్లను ఊడ్చుటకును, మురికికాలువలను కడుగుటకును, దుమ్ములేవకుండ రస్తాలలో నీళ్లుచల్లుట

కునుగూడ విధులుగలవు. మంచిబావులను త్రవ్వించి, అందలి నీరు స్వచ్ఛముగను, త్రాగుటకు అనుకూలముగ నుండునట్లు వానిని ప్రతి సంవత్సరమును శుభ్రపఱచి మరమ్మతులు చేయించుటకుగూడ చట్టములున్నవి. బావులలోను, చెఱువులలోను ఉండునీటిని చెడగొట్టి, త్రాగుటకు పనికిరాకుండ చేయునట్టి మురికి అందులో చేరకుండుటకును కొన్ని విధులున్నవి. ఈ విషయములగురించియు, ఇట్టి యితరవిషయములగురించియు మంచి చట్టములు ఆ దేశమందు గలవు. వీనివలన జనులకు మేలు కలుగుచున్నది. వీనిని అనుసరించి నడుచుట వారికి గష్టముగలేదు. కనుక వానికి నిండుమనస్సుతో లోబడి వారు నడుచుకొనుచున్నారు. ఈ చట్టములు చాల ముఖ్యమైనవి. కనుక జనులు వానిప్రకారము నడుచుకొననియెడల తాముండు పట్టణములందును గ్రామములందును రోగములు ఉండును.

మంత్రి:—మంచి చట్టములుండు ఆ దేశమందు జనులు బలవంతులుగను ఆరోగ్యముగలవారుగను నున్నారా? ఇతరదేశములందలి జనులకంటె వారెక్కువకాలము బ్రతుకుచున్నారా? మీరు చూచిన సంగతిని రాజుగారితో విన్నవింపుడు.

వర్తకుఁడు:—రాజా! ప్రజలు సంతోషముతో నీ చట్టములకు లోబడి నడుచుకొనునపుడు ఒక విషయమును చూచితిని. అట్టి దేశములందు పిల్లలు ఆరోగ్యముగలిగి బలవం

తులై పెద్దవారగుచున్నారు. పడుచువారు దృఢశరీరులై శక్తిగలవారును అగుచున్నారు. అనేకులు ముసలిపండ్లగు వరకు బ్రతుకుచున్నారు.

రాజు:—మీరు జూచిన దేశములన్నిటిలో ఇట్టి చట్టములకు మిక్కిలి లోబడిన జనులుగల దేశమేదైన నున్నదా?

వర్తకుఁడు:—అటువంటి దేశమొకటి యున్నది. ఆ దేశమునకు నేను అనేకసారులు పోయియుంటిని. మిక్కిలి తెలివిగలవారు ఆ దేశమును పాలించుచున్నారు. ఆ దేశపు మహారాజు ఇట్టి చట్టముల నేర్పాటుచేయుటయందు విశేషముగ ఆలోచనచేయుచుండును. అతని కొలువున బుద్ధిశాలురును శాస్త్రముల చక్కగ జదివిన వైద్యులు ఉన్నారు. చట్టముల నేర్పరచుటయందును, వానిని అమలులోనికి తెచ్చుటయందును ఈ వైద్యులు అతనికి సహాయపడుదురు. ఆ దేశమును ఆరోగ్యదేశమనియు, అందలి ముఖ్యపట్టణమును ఆరోగ్యనగరమనియు జెప్పవచ్చును. రోగములును, అవి కలుగుటకు గారణములును అచ్చటి వైద్యులకు దెలియును. ప్రజలకు రోగములు ఏ విధమున వచ్చుచున్నవో అదియు వారికి తెలియును. దేశమున వ్యాధులు కలుగకుండ యుండుటకును, అవి వ్యాపింపకుండుటకును ప్రజలను అవి బాధింపకుండుటకును విధులను వారు తమ బుద్ధికుశలతచే గనిపెట్టి, వ్యాధుల తమ దేశమునందు చొరనీయరు.

రాజా! ఆ రాజునకు జాబు వ్రాసి వారియొద్ద నుండెడి వైద్యులలో నొకనిని ఇచ్చటికి రప్పింపుడు. రోగములవలని

బాధలపాలుగాక జనులను రక్షించుటకు కొన్ని విధుల నేర్పాటుచేయుటయందు అతను మనకు సహాయకారిగా నుండును.


ఆ వర్తకుని మాటల కారాజు మిగుల సంతోషించి తన పెద్దకుమారుడగు యువరాజును దూరదేశమైన ఆరోగ్యదేశమునకు వలయు రక్షకభటులను సేవకులనిచ్చి పంపెను. ఆ యువరాజుతో ఒక ఏనుగును, అనేక బంగారునగలను మహారాజునకు బహుమానముగ నిచ్చి పంపెను. తన దేశమందలి జనులు సుఖపడుటకు తనకు సహాయపడు వైద్యుని పంపమని ఒక యుత్తరమును వ్రాసి యువరాజు చేతికిచ్చెను.

పాఠము 2.

యువరాజుయొక్క ప్రయాణము.

ఆరోగ్యదేశపు మహారాజునొద్దకు గొప్ప సిబ్బందితో తన పెద్దకుమారుని రాజు పంపెనని మీరు క్రిందటి పాఠమున జదివితిరి. వారు విశేషదూరము ప్రయాణముచేసిరి. పెక్కువారములు ప్రయాణములుజేసి తుదకు ఆరోగ్యదేశమును చేరి ప్రజల భాగ్యమునుచూచి ఆశ్చర్యపడిరి. ఎక్కడచూచినను జనులు లక్ష్మీకుమారు లనదగియుండిరి.

ఆ దేశపు జనులు చక్కనివారు. బలవంతులు. చిన్నతనమునందును నడివయస్సునందును వారిలో చచ్చువారు



ఆరోగ్యదేశమునకు యువరాజు ప్రయాణముచేయుట.

మిక్కిలి యఱుదు. జనులలో ననేకులు డెబ్బదియెనుబది యేండ్లవరకు బ్రదుకుచుందురు. వారు ఆరోగ్యముగను ఉందురు. అచ్చట అమ్మవారి మచ్చలుగలవారు లేరు. తమ దేశమందున్నట్లు గ్రుడ్డివారును అచ్చట విశేషముగ లేరు. తన తండ్రియొక్క దేశమువలెనే ఆ మహారాజు దేశమును ఉండెను. రెండు దేశములందును శీతోష్ణస్థితులు ఒకేరీతిగా ఉండెను. అయినను, మహారాజు దేశముండు విధము యువరాజునకు ఆశ్చర్యము కలిగించెను.

యువరాజును అతని సిబ్బందియును ఆ దేశమందలి పట్టణములందును పల్లెలయందును రాత్రులందు నిలుచుచుండిరి. అచ్చటి జనులు వారిని మర్యాదచేయుచుం

డిరి. ఆ మహారాజుయొక్క దేశమునుగురించి అనేక సంగతులను యువరాజు వారిని అడుగుచుండెను.

యువరాజు:—(ఒక గ్రామస్థుని చూచి) ఈ దేశమునందు జనులు ఇంత చక్కనివారుగను బలముగలవారుగను నుండుటకు ఏమి కారణమో నాకు చెప్పుము.

గ్రామస్థుడు:—ఆరోగ్యవిధులకు లోబడి నడుచుకొనుటవలన ఇచ్చటిజనులు సుందరులుగను బలవంతులుగను ఉన్నారు.

యువరాజు:—ఆ విధులేవి? వానిప్రకారము నడుచుకొనుట సులభమేనా?

గ్రామస్థుడు:—ఆ విధులు అనేకములున్నవి. అయినను, వానిప్రకారము నడుచుకొనుట సులభము.

యువరాజు:—వానిలో కొన్నిటిని జెప్పుము.

గ్రామస్థుడు:—"ప్రతిదినమును నీటిలో స్నానముచేసి దేహమును బాగా మురికిపోవునట్లు కడుగవలెను." ఇది యొక విధి. దీనికి కారణము కలదు. స్నానమువలన దేహమునకు బలము కలుగును. చురుకుతనముకూడ పుట్టును. నెత్తురునందలి మురికి చర్మముగుండ బయటికి వచ్చుచుండును. స్నానమువలన చర్మము శుభ్రపడును. మురికిపోవును.

"కట్టుకొను గుడ్డలను అన్నిటిని ప్రతిదినము ఉతుకుట యేగాక వారమునకు ఒకసారి చాకలిచే శుభ్రముగా చలవచేయించవలెను" అను నిబంధనము మఱియొకటి.


దీనికిని కారణము గలదు. రక్తములోని మురికివస్తువు లనేకములు చర్మముగుండా బయటికి పోవుచుండును. అవి గుడ్డలలో చేరి వానిని మురికిచేయును. ఈ మురికి దుస్తులను తరచుగ చలవచేయించనియెడల రోగము కలుగును.

“మిక్కిలి పరిశుద్ధమైన ఆహారమును తినవలెను. అది పరిశుద్ధస్థలమునందును, పరిశుద్ధమైన పాత్రలందును వండినదిగా ఉండవలెను.” ఇదియు ఒక విధి. దీనికిని కారణము కలదు. రోగమును కలుగజేయు మురికివస్తువు లనేకములు ఆహారములో మొదట ప్రవేశించును. తర్వాత ఆహారముతో నవి నెత్తురులో చేరును. పిదప నవి రోగమును పుట్టించును.

“పరిశుద్ధమగు బావినుండిగాని, ఊటనుండిగాని, గొట్టమునుండిగాని, మురికిలేని పాత్రతో తీసిన శుద్ధమగు నీటినే త్రాగవలెను.” ఇది మరియొక నిబంధనము. దీనికి కారణమేమనగా రోగములను పుట్టించు మలినములు అనేకములు నీటిలో మొదట ప్రవేశించును. నీటిని త్రాగినపుడు అవి నీటితో లోపలికిపోయి రక్తములో చేరును. అప్పుడు రక్తములో వ్యాధి కలుగును. ఎందువలననగా నీటిని త్రాగినవెంటనే నీరు అన్నకోశమునుండి రక్తములోనికి పోవును. త్రాగిననీరు మురికిగానున్నయెడల రక్తము చెడును. రక్తము చెడినపుడు ఆరోగ్యము చెడును.

“మురికియు చెడువాసనయు లేని మంచి వాయువును మాత్రము ఊపిరి తీసికొనవలెను.” ఇది ఇంకొక నిబంధ

నము. దీనికికూడ కారణమున్నది. రోగమునుపుట్టించు మురికివస్తువులు అనేకములు మొదట మనము పీల్చు వాయువులోనికి ప్రవేశించి దీనితో హృదయములోనికి పోవును. దీనినుండి అవి రక్తములో చేరును. అచ్చట రోగము కలుగును.



“నడచుట, పరుగెత్తుట, సవారిచేయుట, ఆటలాడుట, కుస్తీపట్టుట, కర్రతుండ్లను త్రిప్పుట; లేక వేరువిధమగు దేహపరిశ్రమయందైన దేహమును దినదినము అభ్యాసపరచవలెను.” ఇదియు నొక విధి. ఇందులకు కారణమేమనగా

దేహమును ప్రతిదినము చురుకుగ ఉపయోగించినయెడల దానికి బలము గలుగును. శరీరమునకు క్రొవ్వుపట్టదు. మరియు, పరిశ్రమ తీసికొనునపుడు హృదయము వేగముగ కొట్టుకొనును. దీనివలన ఎక్కువ నెత్తురు శరీరమందు ప్రవహించును. చెమట అధికముగ వచ్చును. శరీరమందలి మురికియంతయు చెమటగుండా బయలువెడలును.

“ఎంత అవసరమో అంతే తినవలెను, అంతే త్రాగవలెను, అంతే నిద్రించవలెను.” ఇదికూడ యొక నిబంధనయే. మితముతప్పి తిన్నను, త్రాగినను, భుజించినను ఆరోగ్యము చెడును. దేహమునకు క్రొవ్వుపట్టును.

పైవి ముఖ్యమైన ఆరోగ్యవిధులలో కొన్ని. ఆచరించుటకు కష్టమైన విధి వీనిలో నేదియులేదు. ఈ విధుల ప్రకారము నడుచుకొనుటవలన రోగములనుండి తప్పించుకొనవచ్చును. కనుక ప్రతివాడును ప్రతి నిబంధనమును అనుసరించి నడుచుకొనవలెను. ఈ విధులకు లోబడియుండనివాడెవడును ఆరోగ్యవంతుడు కాడు. వానికి రోగబాధ తప్పదు.


ఈ విధులను అనుసరించి నడుచుకొనువానికి ఆరోగ్యము, బలము అను రెండు బహుమానములు దొరకును. ఈ రెండును వరములవంటివి. వీని విలువ ఇంతయని చెప్పుటకు వీలులేదు. ఎవడైనను ఈ రెంటిని పోగొట్టుకొనినయెడల రాజుల యధికారమువలనగాని ధనవంతుల ధనమువలనగాని వీనిని మఱల పొందలేడు.

యువరాజు:—నిజముగ నివి సులభమగు నిబంధనలే. వీని ప్రకారము నడుచుకొనుట ఎవనికిగాని కష్టముకాదు. వీని వలన ఆరోగ్యమును, బలమును, తప్పక గలుగును. వీనిని యోచించి బుద్ధిమంతులందరు ఈ విధులప్రకారము తప్పక నడుచుకొందురు.

కలరా ఎట్లు కలుగును?

ఆరోగ్యదేశమునకు యువరాజు వెళ్లినప్పుడు ఎండకాలముగ నుండెను. అతడును, అతని సిబ్బందియు ప్రయాణమందు ఒక గ్రామమును చేరినపుడు వారు దాహము తీర్చుకొనుటకు గ్రామస్థులు శుభ్రమగు పాత్రలలో నీటిని తెచ్చి వారికిచ్చిరి. ఈ నీరెప్పుడును శుభ్రముగను మంచిదిగను ఉండెను. ప్రతి గ్రామమందును అంత మంచినీరు ఎప్పుడును దొరకుటకు కారణమేమని ఆ దేశస్థులను ఒక రోజు యువరాజడిగెను.

గ్రామస్థులలో నొకడు “మాతోవచ్చి మా బావులలో నొకదానిని చూడుము” (అని ఒక నూతిని చూపెను.) ఆ బావిని మంచి ఇటికలతో మిక్కిలి జాగ్రత్తగ కట్టించిరి. బావిచుట్టును సుమారు రెండు అడుగుల ఎత్తుగల గోడ ఉండెను. బావికి అన్నిప్రక్కలను నాలుగు అడుగుల దూరము చప్టా చేయించి ఉండిరి. గోడను చప్టాను ఇటి



పరిశుద్ధమగు బావి.

కలతో బాగుగ కట్టి గచ్చు చేసియుండిరి. ఆ గచ్చు చలవరాయివలె గట్టిగాను నునుపుగాను ఉండెను. నూతి నుంచి అన్నివైపులను చప్టా ఏటవాలుగా నుండెను. చప్టా చివర ఒక మురుగుకాలువ ఉండెను. ఈ కాలువ లోని నీరు మరియొక మురుగుకాలువలోనికి పోవును. ఈ యేర్పాటులవలన ఏవిధమైన మురికియు నూతిలోనికి పోదు.

బావివద్ద నీటినితోడు మనుష్యుడు ఒకడు ఉండెను. నీరు కావలసినవారు వారి పాత్రములను చప్టాపయిన

పెట్టిరి. నీరు తోడువాడు పరిశుద్ధమగు ఇత్తడిబిందెతో నూతినీటిని తోడి ఆ పాత్రములలో పోసెను. ఆ నూతి నీరు మంచిదిగను పరిశుభ్రముగను ఉండెను.

యువరాజు:—ఇది మిక్కిలి చక్కని బావి, నీరు చాల బాగా ఉన్నది. ఇంత మంచి నూతులు ఈ దేశమునందు అనేకములు ఉన్నవా?

గ్రామస్థుడు: — పెద్ద గ్రామములందు ఇటువంటి బావులు అనేకములున్నవి. ప్రతి గ్రామమందును ఇటువంటి బావి ఒకటి తప్పక ఉండును. త్రాగుటకు పరిశుద్ధమగు నీరులేకుండ ఎవ్వడును ఉండకూడదనియు ప్రతి గ్రామమందును ఇటువంటి బావి ఒకటియయినను ఉండవలెననియు మహారాజు చట్టముచేసియున్నారు. ప్రతి బావికి ఒక నీళ్ల మనుష్యుడుండును. అతడు బ్రాహ్మణ కులములోనివాడుగా ఉండును. కనుక వాని చేతినీరు అందరును త్రాగుదురు. ఆ నీళ్ల మనుష్యుడుగాని అతని కుటుంబములోనివారుగాని తప్ప ఇంకెవరును నూతిలోనుండి నీరు తోడకూడదు. నీరు తోడుటకు ఉపయోగించు ఇత్తడి పాత్ర మరియొక నూతినుండి నీరు తోడుటకు ఉపయోగించకూడదు. ఈ పాత్రను బాగుచేయించవలసినప్పుడు తప్ప మరి ఎప్పుడును దానిని నూతినుంచి తీసికొనిపోరు. బాగుచేయించిన తర్వాత నిప్పులో కాల్చి ఇసుకతో తోమి పిదప నూతిలోనికి దింపుదురు.

యువరాజు:—ఇవియన్నియు మిక్కిలి మంచి చట్టములు. అయితే నీళ్లు తోడువానికి జీతము ఎవరు ఇచ్చెదరు?

గ్రామస్థుడు:—ప్రతి యింటికిని దినమునకు కావలసిన నీళ్లకు కుండకు ఇంతయని ఆ యింటి యజమానుడు నెలకు కొంత సొమ్మును ఇచ్చును. బావి లోతుగానున్న యెడల ఎక్కువ సొమ్ము ఇత్తురు.

యువరాజు:—అన్ని బావులకును ఇటువంటి చట్టములున్నవా?


గ్రామస్థుడు:—త్రాగుటకును, వంటకును ఉపయోగించు నీటినిగల బావులను గురించిమాత్రమే ఇటువంటి నిబంధనములున్నవి. బట్టలుఉతుకుట, ఇండ్లుకట్టుట మొదలగు పనులకు ఉపయోగించు నీరుగల బావులను గురించి ఇటువంటి చట్టములు లేవు. ఆ నూతులనుండి నీరు ఎవరైనను తోడుకొనవచ్చును.

యువరాజు:—ఇటువంటి మంచి విధులను ఏర్పాటు చేయడమువలన మహారాజు నిశ్చయముగ గొప్ప ఉపకారము చేసినారు. అయితే ఈ ఏర్పాటులు జరుగుటకు ముందు ఈ దేశముయొక్క స్థితి ఎట్లు ఉండెను?

గ్రామస్థుడు:—ఈ చట్టములు లేనప్పుడు భయంకరమగు కలరాయను రోగము జనులకు తగులుచుండెను. కొన్ని సంవత్సరములందు ఆ రోగము విశేషముగ వ్యాపించి తగిలిన కొన్ని రోజులలోనే అనేకవేలమంది చని

పోవుచుండిరి. ఈ యేర్పాటులు వచ్చినపిదప ఈ దేశమునందు కలరా వ్యాపించుట నిలిచిపోయినది.

యువరాజుతోకూడ బావి చూచుటకు వెళ్లిన మంత్రి దీనినంతయు విని "కలరాకును, త్రాగునీటికిని ఏమి సంబంధము?" అని అడిగెను.



కలరా రోగబీజములు.


జనులతరఫున గ్రామాధికారి:—కలరాజా
లోనుండు లెక్కలేని సూక్ష్మప్రాణుల (లేక
వలన కలుగుచున్నది. ఈ ప్రాణులు మిక్కిలి చిన్నవి. కంటికి అగపడవు. సముద్రపు ఒడ్డుననుండు ఇసుక రేణువులవలె ఇవి లెక్కలేక ఉండును. ఇవి మనుష్యుని పేగులలోనికి ప్రవేశించి నీళ్లవిరేచనములను ఎక్కువగ పుట్టించును. పేగులనుండి రక్తములో ప్రవేశించును. రక్తము

లోని బలమునంతను ఇవి పోగొట్టును. రోగి బలముతేసి వాడయి కొన్ని గంటలలోనే చనిపోవును. మిడుతల గుంపులు మేఘములవలె వచ్చి పొలములందలి యావత్తు పంటలను తినివేయుట ఎంత క్రూరమైనపనియో ఇదియు అంత క్రూరమైనదే.

మంత్రి:—గ్రామమందు ఒకనికి కలరా తగిలినయెడల ఇతరులకు ఆ రోగము వచ్చునను భయము ఉన్నదా?

గ్రామాధికారి:—అవును. తప్పక గొప్ప భయమున్నది. ఒకనికి కలరా వచ్చినపుడు వాంతులును భేదులును పుట్టును. గంజివంటి నీళ్లు బయటికి వచ్చును. కలరా బీజములు అతని శరీరమునుంచి ఆ నీళ్లలోనికి చేరును. దున్నిన నేలయందు వేసిన విత్తనములు మొలచి అనేక ధాన్యపుగింజలను ఇచ్చును. ఇదేప్రకారము వాంతివలనగాని భేదివలనగాని పయికివచ్చిన నీటిలోని బొట్టు ఒక్కటియైనను నూతిలోనికి ప్రవేశించినయెడల కలరా బీజములు ఆ నూతిలో వేనవేలు పెరుగును. తర్వాత ఆ నీటిని అవి చెడగొట్టును. ఆ చెడిన నీటిని త్రాగినవానికి తప్పక కలరా వచ్చును.

యువరాజు:—ఇదియంతయు ఆశ్చర్యముగనున్నది. కలరా బీజములు కంటికి అగపడవని మీరు చెప్పితిరి. అట్లుండియు కలరాజాడ్యముయొక్క కారణము మీకెట్లు తెలిసినది.



సూక్ష్మదర్శిని. దూరదర్శిని.

గ్రామాధికారి:—మా మహారాజుగారి పట్టణమందు పండితులును నేర్పరులును అగు వైద్యశాస్త్రజ్ఞులు అనేకులు ఉన్నారు. మైక్రాస్కోపులు (సూక్ష్మదర్శినులు) అనబడు విచిత్రమగు యంత్రములు వారివద్దనున్నవి. వానివలన కలరా బీజములను వారు చూడగలరు. వీరు అన్ని రోగములను పరీక్షించి వాని కారణములను కనిపెట్టుచుందురు. కలరా ఎట్లు కలుగుచున్నదో ఈ బుద్ధిమంతులనుండియే మేము తెలిసికొంటిమి. బావులనుగురించిన విధులను చేయుటయందు మా మహారాజునకు ఆలోచన చెప్పినవారు వీరే.

యువరాజు:—మైక్రాస్కోపు అనగా నేమి? టెలిస్కోపు దూరదర్శిని)వలె ఉండునా? టెలిస్కోపును నేను చూచి

నాను. మా రాజువద్ద ఒకటి ఉన్నది. చంద్రునివలె దూరమునవుండు వస్తువులు దగ్గరనుండునట్లు దానిలో కనబడును. టెలిస్కోపులో పైకిగాని దూరమునన్నుండు వస్తువు వైపునకుగాని చూతుము. అయితే మైక్రాస్కోపును నేనెప్పుడు చూడలేదు.

గ్రామాధికారి: — మా దేశమందలి ముఖ్యపట్టణమునకు నేను ఒకసారి పోతిని. అచ్చట మహారాజుగారి వైద్యులలో ఒకరు నాకు మైక్రాస్కోపును చూపిరి. నీ కంటికి అగుపడని చిన్న వస్తువులు దానియందు పెద్దవిగ కనబడును. మైక్రాస్కోపుతో తలవెండ్రుకను చూచిన యెడల అది పెద్ద మోకునవలె కనుపించును. రోగములను కలుగజేయు బీజములు పెద్ద మైక్రాస్కోపుతో చూచిన గాని కనబడవు. అప్పుడవి బియ్యపుగింజలంత పెద్దవిగ కనపడును. మైక్రాస్కోపులో దగ్గరనుండు వస్తువుల వైపుకు క్రిందుగ చూతుము.

తర్వాత గ్రామస్థుల వదలి తన సిబ్బందిని కలిసికొనుటకు యువరాజు వెనుకకు వెళ్లెను. త్రోవలో తన మంత్రిని చూచి యువరాజు—"ఇది ఆశ్చర్యకరమగు దేశముగనున్నది. ఇచ్చట ఉండు మంచి చట్టములును విధులును జనులను ఆరోగ్యముగలవారినిగా చేయుచున్నవి. ఇంతేకాక ఈ విధులు ఎందుకు ఏర్పాటుచేసిరో, రోగములు ఎందుకు పుట్టుచున్నవో, వానిని ఎట్లు మాన్పవచ్చునో, ఈ విషయములు సామాన్యజనులకుగూడ తెలియును."

మంత్రి:—అవును. పసివారుగనున్నపుడు పిల్లలకు ఈ విషయములన్నిటిని బోధించుటకు మంచి పాఠశాలలు ఈ దేశమునందు ఉండవలెను.

పాఠము 4.



ఒక ఆరోగ్యమగు ఇల్లు.

ఆరోగ్యమగు ఇండ్లు

యువరాజును, సిబ్బందియును, మహారాజు పట్టణమునకు ప్రయాణమై వారి దేశముగుండా పోవునప్పుడు ఒక దిన

మున వారొక గొప్పగ్రామమును చేరిరి. ఆ గ్రామమందు మంచి పండితుడగు ఒక న్యాయాధికారి ఉండెను. అతడు వీరిని కొన్నిదినములు తన యింటియందు విశ్రమింపుడని కోరెను. తన తండ్రిదేశమును గురించియు, అచ్చటి జనుల స్థితిని గురించియు అనేక సంగతులు యువరాజును న్యాయాధికారి అడిగెను.

యువరాజు:—నా తండ్రిగారి దేశము మీ దేశమువంటిదే. అచ్చటి భూస్థితి, నీరు, శీతోష్ణస్థితి, ఋతువులు మీ దేశమునందు వానివంటివే. అయితే ఈదేశపు జనులవలె అక్కడనుండువారు బలవంతులును చురుకుతనముగలవారు కారు. కలరా, జ్వరము, మరి యితరవిధములగు ననేక రోగములవలన వారు విశేషము బాధపడుచుందురు.

న్యాయాధికారి:—మా దేశమువలె మీ దేశమున్నయెడల మా దేశపు జనులవలె మీ దేశపు జనులు ఆరోగ్యముగలవారుగ నుండవలెను. ఈ దేశపు జనులు ఆరోగ్యవిధులను తెలిసికొని వాని ననుసరించి నడుచుకొనుచున్నారు. మీ దేశపు జనులు ఈ ప్రకారము ఆరోగ్యవిధులను గ్రహించి నడుచుకొనరు; మీ దేశమందలి రోగములకు ఇదే కారణముగ నుండవలెను.

యువరాజు:—అది నిజమేకాని ఈ దేశమందలి జనులు ఆరోగ్యనిబంధనములను అనుసరించగలిగినంత సులభముగా మా దేశమందున్నవారు చేయుటకు వీలులేదు. ఎందువలననగా, పరిశుద్ధమగు నీటినే త్రాగవలెనను నిబం

ధనము ఒకటి యున్నది. ఇచ్చట ప్రతి గ్రామమందును ఒక్క మంచి బావి అయినను ఉన్నది. అందువలన ఎవరికైనను ఈ నిబంధనమును అనుసరించుట సులభము.

మురికియు వాసనయు లేక పరిశుద్ధముగనుండు వాయువునే పీల్చవలెనను నిబంధనము మరియొకటి. మా తండ్రిగారి దేశమునందు ప్రతి గ్రామమందును వాయువు పరిశుద్ధముగా నుండక కంపుకొట్టుచుండును. అట్టి స్థితిలో ఎవని యింటియందుగాని మంచిగాలి ఎట్లుండును? ఈ నిబంధనముప్రకారము నడుచుకొనుట ఎట్లు?

న్యాయాధికారి:—అట్టి స్థితిలో ఎవని యింటియందుగాని శుద్ధమగు గాలి ఉండదు. అయితే మా దేశములోని ప్రతి గ్రామమందును మంచిగాలి ఉండునట్లు మహారాజు కొన్ని చక్కని ఆరోగ్యచట్టములను ఏర్పరచియున్నారు.

యువరాజు:—న్యాయాధికారీ! ఏ యారోగ్యవిధులను గ్రామమందలి జనులు అనుసరించి నడుచుకొనినయెడల గాలి పరిశుద్ధముగ నుండునో వానిని నాకు తెలియపరచుము.

న్యాయాధికారి:—గ్రామమందలి ప్రతి యింటిని, వీధిని, ప్రతిదినము ఊడ్చవలెననియు. ఇట్లు ఊడ్చిన పెంటను, చెత్తను ప్రతిదినమును దూరమునకు తీసికొనిపోయి పొలములలో వేయవలెననియు మరియొక నిబంధనమున్నది. అక్కడ వానిని మన్నుతో కప్పెదురు. రయితులు పొలమునకు ఎరువుగ వానిని ఉపయోగించు ఋతువు

వరకు అచ్చటనే వానిని యుంచుదురు. పెంటయు, చెత్తయు అపరిశుద్ధమైనవి. అవి గ్రామములో నున్నయెడల చెడు వాసనను కలుగజేయును. అప్పుడు గాలి చెడి జబ్బు పుట్టును. ఇదే ఆ నిబంధనమునకు కారణము.

యువరాజు: — ఇది మంచి నిబంధనము. గాలి శుభ్రముగాను మురికిలేకను ఉండునట్లు చేయుటకు ఇటువంటి నిబంధనములు ఇంకను ఉన్నవా?

న్యాయాధికారి: — ఇండ్లుకట్టు విధమును గురించిన ఆరోగ్య నిబంధనలు కొన్ని యున్నవి. మీరు నాతో గ్రామమునకు వచ్చినయెడల ఇండ్లు కట్టువిధమును మీరే తెలిసికొనగలరు.

అప్పుడు న్యాయాధికారి ఎండిన ఇటుకలతోను మంటితోను కట్టిన ఒక బీదవానియింటికి యువరాజును తీసికొని పోయెను.

న్యాయాధికారి:—వీధిమట్టమునకు ఒక అడుగు ఎత్తున ముంగిలి ఉండుట మంచిది. వానకాలమునందును, వరదలు వచ్చినపుడును ఈ యిల్లు పొడిగానుండును. ఇల్లు తేమగ నున్నయెడల అందున్నగాలి పరిశుభ్రముగ ఉండక రోగము పుట్టించును.

ఈ ముంగిలికి ఒకప్రక్కన వెల్లడిగా ఒక పాక ఉండెను. అది గోడకుచేర్చి కట్టబడియుండెను. ఈ పాకలో ధాన్యములో నిండిన మట్టి గాదెలు ఉండెను.

యువరాజు:—మా దేశమందలి రయితులు ధాన్యమును కుండలలో పోసి యింటిగదులలో నుంచుదురు. ఇక్కడి జనులు వెల్లడియగు స్థలమునందు ఎందుకు ఉంచెదరు?

న్యాయాధికారి:—జనులుండు గదులలో గాదెల నుంచినయెడల ఎలుకలును, చుంచులును గదులలోనికి వచ్చును. అవి బొబ్బరోగమునకు కారణము. కనుక వెల్లడిస్థలములందు గాదెలను ఉంచుదురు. ఇందువలననే మనుష్యులుండు గదులలో తినువస్తువులను ఉంచకూడదు.

ముంగిలియొక్క ఒక చివరను జనులుండుగదియు రెండవ చివరను రాత్రియందు పశువులను కట్టు పాకయు ఉండెను.

యునరాజు: — మా దేశమునందు ఇంటిగదిలోగాని వసారాలోగాని సాధారణముగా పశువులను కట్టుదురు. ఇక్కడ పశువులను ఇంత దూరమున ఎందుకుంచుదురు?

న్యాయాధికారి:—జనులుండుగదిలో పశువులను కట్టిన యెడల మంచివాయువును పశువులు పీల్చి గాలిని అపరిశుద్ధము చేయును. కనుక ఈ దేశమునందు పశువులను వేరు పాకలందు కట్టుదురు. .

జనులుండు గదిలోనికి తర్వాత వారు వెళ్లిరి. ఆ గది ముంగిలి ఇంటి మట్టమునకు అరయడుగు ఎత్తున ఉండెను. కనుక వరదలు వచ్చినపుడుకూడ గది పొడిగాను ఆరోగ్యముగాను ఉండును. ఆ గది పెద్దది. ఒకవైపున తలుపు

ఉండెను. మిగిలిన ప్రతివైపునందును ఒక్కొక్కకిటికీ యుండెను. ఈ కిటికీలు మనుష్యుని ఎత్తునకు పైగానుండెను. ప్రతి కిటికీయందును ఇనుపకడ్డీలు గలవు.

న్యాయాధికారి:—ఒకవైపున తలుపును మిగిలిన మూడువైపులను కిటికీలును ఉండుటచే గాలి ధారాళముగ వచ్చుటకును పోవుటకును వీలున్నది. జనులు ఈ గదియందు నిద్రపోవునపుడు వారు విడుచు చెడ్డవాయువు కిటికీలగుండా బయటికి పోయి పరిశుద్ధమగువాయువు లోపలికివచ్చును. మనుష్యులు ఊపిరివిడుచుగాలి అపరిశుద్ధమైనది. దానిని జనులు పీల్చినయెడల రోగము కలుగును. కిటికీలకు ఇనుపకడ్డీలుండుట మంచిది. మంచి గాలియు వెలుతురును లోపలికి వచ్చుటకు వీలున్నది. ఆ కడ్డీలు గట్టిగ బిగించినయెడల దొంగల భయముండదు. గదులలోనికి వెలుతురు ధారాళముగవచ్చుట యవసరము. వెలుతురువలన గాలి పరిశుద్ధమగును. బలవంతులుగను ఆరోగ్యముగలవారుగను ఉండదలచువారికి విశేషము వెలుతురు కావలెను. చీకటిగదులందు పనిచేయువారును, వానియందు కాపురముండువారును బలములేక తెల్లపారి రోగులగుదురు. ఇంటికి బయట మట్టి మెట్లున్నవి. వానిని ఎక్కి ఇంటికప్పుమీదికి పోవచ్చును.

యువరాజు:—ఇంటికప్పుయొక్క మీదిభాగమును ఎందుకు ఉపయోగించెదరు?

న్యాయాధికారి:—ఈ మెట్లుండుట మంచిది. సాయంకాలమందు ఇంటికప్పుమీద చల్లగనుండు మంచిగాలిని పీల్చుచు సుఖముగ కూర్చొనవచ్చును. పరుపులను పరుపు గుడ్డలను తరచుగ ఎండబెట్టి పరిశుభ్రపరచుటకును ఈ కప్పుమీది భాగము ఉపయోగపడును. మనుష్యుని చర్మమునుండి వచ్చు చెమట మురికివస్తువు. ఇది పడకలోనున్నయెడల కంపుకొట్టి రోగమును కలిగించును. పడకలను ఎండబెట్టినపుడు సూర్యుని వేడియు వెలుతురును మురికిని నశింపజేయును.

యువరాజు:—ఈ యిండ్లుకట్టు విషయమునుగురించిన చట్టములేవైన ఉన్నవా?

న్యాయాధికారి:—గ్రామసభవారి సెలవులేనిదే ఏ గ్రామమందును ఇండ్లు కట్టరాదు. ఎవరైనను ఇల్లుకట్టుకొనవలెనని కోరినపుడు గ్రామసభవారి సెలవును పుచ్చుకొని, తాను కట్టుమాదిరిని వారికి తెలియపరచవలెను. మంచిమాదిరిగా నున్నయెడల ఇల్లుకట్టుకొనుటకు సభవారు సెలవిత్తురు.

అటువెనుక న్యాయాధికారి ఆ గ్రామమందున్న అనేక ఇండ్లకు యువరాజును తీసికొనిపోయెను. ఇండ్లన్నియు బాగుగ కట్టబడియుండెను. అవి పరిశుభ్రముగాను విశాలముగాను ఉండెను. మంచిగాలి ధారాళముగ వచ్చుటకు వీలుండెను. ఆ గ్రామమందును, ఇండ్లన్నిటియందును,

గాలి పరిశుద్ధముగాను మురికియు చెడువాసనయు లేక ఉండెను.

మంత్రి:— ఈ యిండ్లు పాతవిగాలేవు. ఇవి కట్టి ముప్పది సంవత్సరములకు మించియుండదు.

న్యాయాధికారి:—మీరు చెప్పినది నిజము. నేనిప్పుడు ముసలివాడను. ఈ దేశమునందు నివసించుటకు ఆరంభించి అరువది ఏండ్లకు మించినది. నేను చిన్నవాడనుగానున్నపుడు ఇటువంటి ఇండ్లులేవు. ఇండ్లనుగురించిన నిబంధనములను మహారాజు ఏర్పరచుటకుముందు ప్రజలు చెడ్డమాదిరిగ ఇండ్లను కట్టుచుండిరి. ఆ యిండ్లకు కిటికీలు లేవు. మంచిగాలి లోపలికి వచ్చుటకును, చెడుగాలి వెలుపలికి పోవుటకును వీలులేకుండెను. ఆ యిండ్లు చీకటిగనుండెను. పశువులను కట్టుటకు తగిన పాకలు లేవు. ధాన్యపు గాదెలకు వేరుగ చోటులేదు. ఇట్టి యిండ్లలో మనుష్యులును పశువులును కలిసి ఒక్క గదిలోనే పరుండిరి. కనుక గదిలోనుండు వాయువు చెడి రోగములను పుట్టించెను. మహారాజు ఏర్పరచిన మంచి చట్టములవలన ఈ స్థితియంతయు మారినది. ఈ చట్టములప్రకారము నడుచుకొనుట ఎవరికిని కష్టముకాదు. రోగములు పుట్టించు చెడ్డ ఇల్లు కట్టుటకు ఎంత సొమ్ము కావలెనో ఆరోగ్యములగు మంచి ఇంటిని కట్టుటకు అంతకన్న ఎక్కువసొమ్ము కాదు. పనికూడ ఎక్కువ కాదు. విశేషసొమ్ము ఖర్చుపెట్టి కట్టిన చెడ్డ రాతియింటిలో ఉండుటకంటె తక్కువసొమ్ము ఖర్చు

పెట్టి చక్కగా కట్టిన మట్టియింటిలోనే ఉండుట నిజముగ మంచిది.

పాఠము 5.


ఈగలు రోగములను ఎట్లు కలుగజేయును?

ఒక గ్రామమందలి ఆరోగ్యముగనుండు ఇంటికి యువరాజును అతని మంత్రిని న్యాయాధికారి పిలుచుకొనిపోయిన సంగతి ముందటి పాఠములో చదివితిరి. రెండవ రోజున న్యాయాధికారి వారిని మఱియొక గ్రామమునందలి వీధులగుండా పిలుచుకొనిపోయి తినుబండారములను కాయగూరలను అమ్ము దుకాణములను చూపెను. ఆ గ్రామమందలి ప్రతిభాగమందును వీధులు శుభ్రముగనుండెను. ఎచ్చటను మురికిగాని చెత్తగాని లేదు.

యువరాజు:— న్యాయాధికారీ! ఈ గ్రామమందలి వీధులను ఇంత పరిశుభ్రముగా ఉంచుటకు నిశ్చయముగ అధిక శ్రమపడవలెనుగదా?

న్యాయాధికారి:— అట్లు ఎంతమాత్రమును కాదు. ప్రతిరోజును ఊడ్చి చెత్తను తీసివేయుటచే ఎక్కువ శ్రమయు ఆయాసమును అక్కరలేదు. అనేకదినములవరకు మురికిని చెత్తను తీసివేయక చేరనిచ్చినయెడల ఎక్కువ శ్రమపడవలసియుండును.


యువరాజు:—నేనీ దేశమునందు చూచిన గ్రామము లన్నిటిలో ఒక సంగతి కనిపెట్టినాను. ఇప్పటికి ఎండకాలము ఆఖరు కాబోవుచున్నను ఈ గ్రామములందు ఎక్కడను ఈగలు లేవు. మా తండ్రిగారి దేశములో ఈ ఋతువునందు ఈగలు ఎచ్చటచూచినను లెక్కలేక ఉండును. వీని బాధను మనుష్యులు సహించలేరు. ఈగలకాలమైనను ఈ దేశమునందు ఇంత తక్కువగ ఈగలున్నందుకు కారణమును నాకు తెలియచెప్పుము.



ఇంటియీగ గ్రుడ్లు. రెక్కలులేనిపురుగు.

న్యాయాధికారి:— మా దేశమందలి వైద్యశాస్త్రజ్ఞులు ఈగలు వృద్ధియగు విధమునుగురించి ఇట్లు చెప్పినారు. తేమను ఉష్ణమునుగల మురికిమీదగాని చెత్తమీదగాని ఆడుయీగలు చిన్న గ్రుడ్లను గుంపులు గుంపులుగ పెట్టును. ఉష్ణకాలమయినయెడల ప్రతి గ్రుడ్డునుంచి ఒక చిన్న పురుగు త్వరలో బయటికివచ్చును. ఈ

పురుగు మురికిని తిని ఒకటి రెండు దినములలో పెద్దది అగును.



పట్టుపురుగు, గ్రుడ్లు, పట్టుకాయ, రెక్కలున్న పురుగు.

పిదప ఈ పురుగులు పైపొరను పగులగొట్టును. అప్పుడు లోపలినుండి పూర్తిగ పెరిగిన యీగ బయటికి వచ్చును. పట్టుపురుగులును ఈ విధముననే మొదట చిన్న పురుగులుగనుండి అటువెనుక చిమ్మటలవంటివి అగును. కాని వీనిలో ఈ మార్పు కొంచెము ఆలస్యముగా జరుగును. పట్టుపురుగులు పెద్దవియగుటచేత ఈ మార్పులను సులభముగ కనిపెట్టవచ్చును. ఈగలు చిన్నవిగా నుండుటచేత వీనిలో నిట్టి మార్పు జరుగుననియే తెలియదు.

కొంచెము తడిగాను ఉష్ణముగానుండు పెంటలోను చెత్తలోను గదా ఈగలు గ్రుడ్లను పెట్టుచున్నవి. ఇట్టి పెంటయు చెత్తయును చుట్టుప్రక్కల నున్నయెడల లెక్కలేని ఈగలు వానిమీద పెరుగును. కనుక మురికిని మా యిండ్లనుండియు గ్రామములనుండియు దూరముగ తీసికొనిపోయి పొలములలో వేయుదుము. దానిని మట్టిచే కప్పియుండుటవలన ఈగ లచ్చట వాలి గ్రుడ్లు పెట్టుటకు వీలులేదు. పొలములకు ఎరువుగ ఉపయోగపడువరకు ఆ మురికి అక్కడనే ఉండును.

మంత్రి:—వేరుచోట్ల ఎక్కడనైన ఈగలు పెరుగునా?


న్యాయాధికారి:—మురికినీరు పడిన తేమ నేలమీద కూడ ఈగలు గ్రుడ్లను పెట్టును. అందుచేత ఈ గ్రామములలో మురుగునీరు పోవుటకు కాల్వలులేని స్థలములందు జనులు తమ యిండ్లలోని మురుగునీటిని ఒక తొట్టిలో పోయుదురు. తరువాత దీనిని తీసికొనిపోయి పొలములలో పోయుదురు. పొలములందలి నేల ఆ మురుగునీటిని వెంటనే పీల్చివేయును. ఈ విధముగ మా గ్రామములో ఈగల బాధ తొలగినది.

ఇంత తక్కువగ ఈగలుండుట నిజముగ మిక్కిలి సౌఖ్యకరమైన సంగతే. ఈగలు ఒకనిచుట్టు ముసురుకొనియుండగా తినుటయు, త్రాగుటయు, వ్రాయుటయు లేక ఏ పనిని చేయుటయు మిక్కిలి కష్టము.

యువరాజు:—ఈగలు తక్కువగనుండుటచే మా సౌఖ్యము ఎక్కువగా నుండుటమాత్రమే కాదు; ఇచ్చటి జనులందరు ఆరోగ్యముగ నున్నారు. ఈగలు మనుష్యులకు భయంకరమగు శత్రువులు. రోగములను కలుగజేయు ముఖ్యకారణములలో నివి యొకటి. ఈగలు పెంటమీదను చెత్తమీదనేగాక తిండిపదార్థములమీదకూడ వచ్చి చేరును. పెంటలోను, చెత్తలోను రోగకారణములగు ప్రాణులుండును. ముఖ్యముగా నీళ్లవిరేచనములు, గ్రహణివిరేచనములు, కలరా, ఈ రోగములను పుట్టించు పురుగులు వానిలో ఉండును. అట్టి మురికిమీద వాలినపుడు ఈగలకు ఆ మురికి అంటుకొనును. పిదప తినుబండములమీద ఆ యీగలు వాలునపుడు మురికియు, దానిలోనుండు రోగబీజములును తిండివస్తువులలోపల చేరును. దీనివలన ఆహారము చెడి రోగమును పుట్టించును.

రస్తామీద నడచువాని పాదములకు రస్తామీది దుమ్ము ధూళియు అంటుకొనును. అట్టి మనుష్యుడు ఇంటిలోపలికి వచ్చినపుడు వాని పాదములమీది దుమ్మును ధూళియు ఇంటినేలకు అంటుకొనును. ఇదేప్రకారము పెంటమీద వాలిన ఈగలకు కొంత పెంట అంటుకొనును. అవి తర్వాత పాలలోగాని త్రాగు నీటిలోగాని పడునపుడు కొంచెము పెంట వానిలో చేరును. పాలును నీరును ఇందువలన అపరిశుభ్రమై ఆరోగ్యమును చెడగొట్టి ముఖ్య

ముగా కలరా, నీళ్లవిరేచనములు, గ్రహణివిరేచనములు అను రోగములను పుట్టించును.



ఈగలతో నిండిన మిఠాయిదుకాణము.

మంత్రి:—మీరు చెప్పినది మిగుల సత్యము. ఈగలు వాలుటవలన రోగము వచ్చుననిమాత్రము నాకు తెలియదుగాని మీరు చెప్పిన విషయములను చూచినాను.

మా దేశమందు మిఠాయిబజారులందు ఎక్కడచూచినను ఈగలే. వాని కాళ్లమీది మురికి మిఠాయికి అంటుకొనును. ఆ మిఠాయిని తినువాడు తాను చూడకయే ఆ మురికినికూడ మ్రింగును. మీరు చెప్పినదిగాక ఇంక ఏ హానినైన ఈగలు కలుగజేయునా?

న్యాయాధికారి: — అవును. ఎవని శరీరముమీదనైన ఎండని గాయమున్నయెడల ఈగలు దానిమీద వ్రాలును. నానావిధములగు మురికిని ఈగలు దానిలో వేయుచున్నయెడల ఆ గాయము శుభ్రముగనుండదు. కనుక అది త్వరలో కుదురదు.

ఇంతేకాదు. ఎవనికైనను కొంచెము కన్ను కలిగినపుడు ఆ కంటిమీద ఈగలు తరచుగ వాలి అన్నివిధములగు మురికిని కంటిలో వేయును. ఇందువలన రోగము ఎక్కువగును. కన్ను ఎఱ్ఱపడును. కంటికి వేడి ఎక్కువయి బాధకలిగి వాపు పుట్టును. మిక్కిలి తరచుగా పుండ్లు లేచి చూపు పోవును.

మంత్రి:—మురికి లేనిచోట ఈగలుండవనియు, పాములకంటెను పెద్దపులులకంటెను ఈగలు ఎక్కువమందిని చంపుచున్నవనియు, నాకిప్పుడు ఏర్పడినది. ప్రతిదినము పెంటను చెత్తను గ్రామమునుండి తీసివేయుటచేతను, అన్ని సందులను ముంగిళ్లను పొడిగాను పరిశుభ్రముగాను ఉంచుటచేతను, గ్రామమునందలి వాయువు పరిశుద్ధము

గను చెడువాసనలేకను ఉండును. ఇంతేకాక ఈగలు గ్రుడ్లుపెట్టుటకు తగినచోటు దొరకదు.

ఇండ్లను, గ్రామమును శుభ్రముగ నుంచుటవలన గాలి పరిశుద్ధముగ నుండును. అట్టిచోట్లలో ఊపిరి తీసికొనుట మంచిది. అచ్చటిగాలి శుభ్రముగ ఉండును. అపరిశుద్ధమగు గాలివలన గొంతునొప్పి, జలుబు, దగ్గు, న్యూమోనియా అను జ్వరము, క్షయము మొదలగు గొంతు సంబంధమైనట్టియు రొమ్ము సంబంధమైనట్టియు రోగములు పుట్టును. ఒక గ్రామమందలి వాయువు శుద్ధముగా నున్న యెడల ఆ రోగములయొక్క బాధ ఆ గ్రామమందలి జనులకు చాలవరకు తొలగిపోవును.

యువరాజు:— అయ్యా! మా తండ్రిగారి దేశమునందు ఈ రోగములు సర్వసాధారణము. అవి కర్మమువలన పుట్టునవి అనియు, అవి తొలగిపోవనియు, గ్రామస్థులందరు చెప్పుదురు. గ్రామములందు అన్ని ప్రక్కలను వారు వేసియుండు పెంటవలనను చెత్తవలనను రోగములు కలుగుచున్నవని వారికి తెలియదు.

న్యాయాధిపతి:—రోగములన్నియు కర్మమువలన వచ్చినవియని ఈ దేశపు జనులుకూడ పూర్వకాలమందు చెప్పుచుండిరి. అయితే ఆ రోజులలో పాఠశాలలు లేవు. ఇప్పుడు ఈ దేశమునందు ప్రతి పిల్లవాడును చదువను వ్రాయను నేర్చుకొనుచున్నాడు. పాఠశాలను ప్రతి పిల్లవానిని వదలుటకుముందు దేహారోగ్య విషయమగు విధు

లను చట్టములను శ్రద్ధతో నేర్పుదురు. సాధారణమగు రోగములు ఎట్లు కలుగునో ప్రతి పిల్లవానికిని తెలియును. కనుక అనారోగ్యమునుండి తాను తప్పించుకొనును. వాడు ఆరోగ్యవంతుడుగ పెరుగును.

పాఠము 6.

జ్వరము, దానిని మాన్పు విధము.

ఈగలవలన అనేక రోగములు కలుగుననియు, ఇండ్లను గ్రామములను, పట్టణములను పరిశుభ్రముగ నుంచుట చేతనే ఈగలను నశింపజేయవచ్చుననియు న్యాయాధికారి యువరాజునకు తెలియజెప్పిన విషయమునుగూర్చి మీరు ముందటి పాఠమునందు చదివితిరి. ముందటి రోజున యువరాజు విశేషదూరము నడచుటచేతను సవారిచేయుట చేతను ఇంటికి వచ్చునప్పటికి అలసియుండెను. ఇంటిలో గాలి పరిశుభ్రముగ నుండెను. ఇల్లు మురికిలేక శుభ్రముగ నుండెను. ఎచ్చటను పెంటగాని చెడువాసనగాని లేదు. ఈగల బాధ లేకుండెను. చూచుటకు లక్షణముగ నుండెను. కనుక యువరాజు ఆ రాత్రి సుఖముగ నిద్రపోయెను.

(మరుసటి ఉదయమున భోజనమయిన పిదప న్యాయాధికారిని జూచి)—యువరాజు:—మా తండ్రిగారి దేశమునందు ఈ ఋతువులో మన్యపుజ్వరము (మలేరియా) వలన


జనులు విశేషము బాధపడుదురు. అనేకులు చనిపోవుదురు. మన రెండు దేశములందును కాలములు ఒక రీతిగానే ఉన్నవి. ఇక్కడకూడ మన్యపుజ్వరమువలన ప్రజలు బాధపడి చనిపోవుచుందురా?

న్యాయాధికారి:—క్వైనాను ఉపయోగించుటవలన మన్యపుజ్వరము సులభముగా మానునని మా దేశపు జనులకు తెలియును. తెలిసియుండనియెడల ఈ ఋతువునందు అనేకులకు మన్యపుజ్వరము తగిలి పెక్కుమంది చనిపోవుచుందురు. క్వైనాను కొనగోరువారికి ప్రతి గ్రామమందును ఎప్పుడును ఒక్క ధరకే అమ్ముటకు ఒక గుమాస్తా ఉండునట్లు మహారాజు చట్టమును ఏర్పరచియున్నాడు.

మంత్రి:—మా దేశమునందుకూడ క్వైనాను ఉపయోగింతుము. అది యొక తెల్లని పొడి. దానిని ఎట్లు చేయుచున్నారో, అది ఎక్కడ దొరకుచున్నదో నాకు తెలియదు. దయచేసి చెప్పగలరా?

న్యాయాధికారి:—క్వైనా ఒక చెట్టు బెరడునుంచి తయారగుచున్నది. ఆ చెట్టుపేరు సింకోనాచెట్టు. దక్షిణ అమెరికా అను ఖండములో ఉండు పెరూ (Peru) అను దేశమునందుమాత్రమే ఈ చెట్టు పూర్వము ఉండెను. కనుక క్వైనా ధర పూర్వము ఎక్కువగ ఉండెను. పెరూ అను దేశము మన దేశమునకు మిక్కిలి దూరమున ఉన్నది. ఆ చెట్టు బెరడును భూమిమీదను నీటిమీదను ఈ దేశమునకు తీసికొనివచ్చుటకు విశేషము ఖర్చు

అగుచుండెను. అందుచేత పెరూదేశమునుంచి సింకోనా మొలకలను తెచ్చి హిందూదేశమునందలి పర్వతముల మీద నాటవలసినట్లు మనయందు దయగలిగినట్టియు మనలను తల్లివలె కాపాడిన శ్రీ విక్టోరియా మహారాణిగారు అనేకసంవత్సరములకు ముందు ఉత్తరువుచేసిరి. ఆమె ఉత్తరువు ప్రకారము విశేష శ్రమకోర్చి సింకోనా మొలకలను తెచ్చి ఇచ్చటి కొండలమీద నాటిరి.



పుష్పము. విత్తనము. సింకోనావృక్షము, బెరడు, ఆకులుపుగల కొమ్మయు.

బుద్ధిమంతులగు మా మహారాజుగారు ఈ చెట్లను కొన్నిటిని కొని కొన్ని కొండలమీద వానిని నాటించిరి.

సింకోనా తోటలు ఇప్పుడు కొన్ని కొండలమీద ఉన్నవి. దక్షిణ ఇండియాలోని నీలగిరి కొండలమీదను, ఉత్తర హిందూదేశమునందు బంగాళమునకు ఉత్తరముగనుండు సిక్కిమ్ దేశమునందును ఈ తోటలున్నవి. ఈ చెట్టు యొక్క బెరడును తీసి, పోగుచేసి దానినుంచి క్వైనాను చేయుదురు. దానిని మహారాజుగారి పట్టణమునకు దీసికొని వచ్చి చిన్న పొట్లములుకట్టి అమ్ముదురు. ఈ విధముగ క్వైనాయొక్క వెల చాల తగ్గినది. అందువలననే మిక్కిలి బీదవాడుకూడ తనకును తన సంసారమునకును మన్యపుజ్వరము రాకుండ చేసికొనుటకు కావలసిన క్వైనాను కొనగలడు.

యువరాజు:—మా తండ్రిగారి దేశమునందు క్వైనా మన్యపుజ్వరమును కుదుర్చునని అనేకులకు తెలియును. అయినను మన్యపుజ్వరముతో బాధపడుచున్నను తరుచుగ వారు క్వైనాను ఉపయోగించరు.

న్యాయాధికారి:—క్వైనా మన్యపుజ్వరమును కుదుర్చునని తెలిసియు మన్యపుజ్వరమువలన బాధపడుచున్నను మీ దేశపు జనులు ఎందుకు దానిని వాడరు?

యువరాజు:—క్వైనా వేడిని పుట్టించుననియు జ్వరమువలన దేహము ఉష్ణముగా ఉన్నపుడు క్వైనాను వాడుట మంచిదికాదనియు వారు సాధారణముగ చెప్పుదురు.

న్యాయాధిపతి: — క్వైనా వేడిని పుట్టించుమందు కాదు. కనుక అది వేడిని పుట్టించునని చెప్పుట తెలివితక్కువ.

అది వేడిని కలిగించునని అనుకొన్నను మన్యపుజ్వరమును తప్పక పోగొట్టునపుడు దానిని తీసికొనుటచే ఏ హానియు గలుగదు. మన్యపుజ్వరమువలన దేహమునకు కలుగు ఉష్ణమును బాధయు క్వైనావలన ఒకప్పుడును కలుగవు.

యువరాజు:—క్వైనాను పాలతో తీసికొనవలెననియు, పాలు దొరకనప్పుడు క్వైనావలన లాభములేదనియు కూడ వారు తరుచుగ చెప్పుదురు.

న్యాయాధికారి:—పాలు మంచి ఆహారము. త్రాగుటకును అది మంచి వస్తువు. కనుక జ్వరమున్నప్పుడు పాలను పుచ్చుకొనుట మిక్కిలి మంచిపని. అయినను పాలు దొరకకున్నను క్వైనాను తప్పక వాడవలెను. దీనికి కారణమేమనగా మన్యపుజ్వరమును పోగొట్టునది క్వైనా. ఈ శక్తి పాలకు లేదు.

యువరాజు: — తాము బీదవారు కనుక క్వైనాను కొనలేమనికూడ మా దేశపు జనులు చెప్పుదురు.

న్యాయాధికారి:—క్వైనాను కొనలేనంత బీదవాడను అని ఎవడుగాని చెప్పుట తెలివితక్కువ. ఎందువలననగా, మన్యపుజ్వరము తగిలినవాడు క్వైనాను వాడనియెడల అనేక వారములవరకు పనిచేయలేక పండుకొనవలసి వచ్చును. అప్పుడు వాని పొలములోని సగముభాగము బీడుపడియుండును. అందుచే వానికి సగము పంట నష్టమగును. వాడు తెలివిగలవాడయినయెడల జ్వరమును కుదుర్చుటకు కావలసిన క్వైనాకొరకు కొన్ని డబ్బులు


ఖర్చుపెట్టి పయినచెప్పిన గొప్ప నష్టమునుండి తప్పించుకొనగూడదా? క్వైనాను కొనుటకు కొన్ని డబ్బులు ఇవ్వలేని బీదవాడగు కాపువాడు ఎవడుగాని ఉండడు. నేను న్యాయాధికారిని గనుక నాకు ఈ క్రింది సంగతి తెలుసును. ఒక రయితుయొక్క పంటలోని కొంచెము భాగమునకై తప్పు దావాను ఎవడైనను తెచ్చినయెడల ఆ దావాను ఒప్పుకొని కోరిన సొమ్మును ఆ రయితు ఇవ్వనే ఇవ్వడు. కాని దావాకొరకు విశేష సొమ్మును ఖర్చుపెట్టును. మన్యపుజ్వరమువలన కాపువాడు అనేక రోజులు పనిచేయలేక ఉండును. అందుచేత వాని పంటలో సగము నష్టమగును. అట్లుండునపుడు నష్టమునుంచి కాపాడు క్వైనాకొరకు కొన్ని డబ్బులు ఖర్చుపెట్టలేనని ఎవడుగాని ఎట్లు చెప్పగలడు?

పాఠము 7.

టీకాలు వేయించుకొనుట.

వివేకియగు ఆ న్యాయాధికారియింటిలో యువరాజు అనేక రోజులుండెను. ఆరోగ్య నిబంధనములను, చట్టములను గురించి అనేక సంగతులను న్యాయాధికారివద్ద అతను నేర్చుకొనెను. ఈ విధులవలన ఆ దేశపు జనులకు విశేషము మేలు కలిగినది.

యువరాజు: — (న్యాయాధికారిని చూచి) నేను ఈ దేశమందు తిరుగుట ఆరంభించి అనేకవారములయినది.



అయినను గ్రుడ్డివాడు ఒక్కడైనను నాకు అగపడలేదు. మశూచికపు మచ్చలున్నవానినికూడ చూడలేదు. మా తండ్రిగారి దేశమున ప్రతి గ్రామమునందును గ్రుడ్డివారును మశూచికపు మచ్చలున్నవారును విశేషముగ నున్నారు. అటువంటివారు ఈ దేశమునందు ఎందుకు లేరో తెలియచెప్పుము.

న్యాయాధికారి: — గ్రుడ్డితనము రెండు కారణముల చేత కలుగును. ఒకటి కండ్లకలక. ఈగలవలనను మురికి

వలనను ఈ కండ్లకలక కలుగును. రెండవకారణము మశూచికము. పట్టణములను గ్రామములను శుభ్రముగాను ఈగల బాధలేకను ఉంచుటవలన ఈ దేశమునందు కండ్లకలక కనపడదు. టీకాలు వేయించుకొనుటవలన మశూచికమునుంచి మనము తప్పించుకొనుచున్నాము.

యువరాజు:— మా తండ్రిగారి దేశమునందు సాధారణముగ ప్రతి గ్రామమునందును పిల్లలలో సగముకంటె ఎక్కువమందికి టీకాలను వేయించుకొందురు. సామాన్యముగ టీకాలు లేనివానికే మశూచికము తగిలినను మశూచికము అప్పుడప్పుడు తప్పక వచ్చుచుండును.

న్యాయాధికారి:— ఈ దేశమునందంతటను ప్రతి పిల్లవాడును రెండుసార్లు టీకాలను పొడిపించుకొనవలెనని చట్టము కలదు. బిడ్డపుట్టిన ఆరునెలలలో మొదటి టీకాలను వేయుదురు. తొమ్మిది పది ఏండ్లు వచ్చినతర్వాత రెండవసారి టీకాలను వేయుదురు. ఈ చట్టమును ఖచితముగ అమలులోనికి తెచ్చినపిదప మశూచికము బొత్తిగ నిలిచిపోయినది.

యువరాజు:— ఒక్కసారిమాత్రము టీకాలు వేసినయెడల ఎందుకు చాలదు? మొదట ఆరుమాసములకును, తర్వాత తొమ్మిది పది సంవత్సరములకును, టీకాలు వేయవలెనని విధి మీ దేశమునందు ఎప్పుడును ఉన్నదా?

న్యాయాధికారి:— పుట్టిన కొన్ని నెలలలోగా ఒక్కసారిమాత్రము టీకాలను వేయవలెనని మొట్టమొదట ఏర్పాటు ఉండెను. పుట్టినపుడు టీకాలు వేసినవారికి బాల్యమునందు మశూచికము తగులకపోయినను పెద్దవారయినమీద కొన్ని సమయములందు మశూచికము కనబడుచుండెను. పుట్టినపుడు టీకాలను వేయించినయెడల టీకాలవలని లాభము బ్రతికినకాలమంతయును ఉండదు. కనుక తొమ్మిది పది సంవత్సరములయినమీద రెండవసారి టీకాలను వేయుదురు. ఈ ప్రకారము రెండుసార్లు టీకాలు వేసినయెడల టీకాలవలని లాభము బ్రతికియున్నంతకాలము ఉండును.

యువరాజు:—ఈ గ్రామములందలి పిల్లలకు టీకాలు వేయుటకు కావలసిన పాలు (రసము) మీకు ఎక్కడనుండి వచ్చును?


న్యాయాధికారి:— కావలసిన రసమునంతయు మా మహారాజుగారి పట్టణమందు తయారుచేయుదురు. అక్కడనుండి దానిని గ్రామములకు గాజుగొట్టములలో పంపుదురు. మీరు మహారాజు పట్టణమును చేరినప్పుడు అచ్చటి వైద్యులు ఈ రసమును తయారుచేయుచున్న ఇంటిని చూపుదురు. అక్కడ దూడలకు టీకాలువేసి వాని చర్మమునుండి ఈ రసమును తీయుచుందురు.

యువరాజు ఈ విషయములను తెలిసికొనినందుకు చాల సంతోషించి, కొంతకాలము అచ్చట గడుపుచుండెను.

మొదటిభాగము సంపూర్ణము.

రెండవ భాగము.

పాఠము 1.



యువరాజు తన తండ్రియొక్క ఉత్తరమును నిండుదర్బారులో మహారాజునకు ఇచ్చుట.

యువరాజు ఆరోగ్యనగరమును చేరుట.

ఆరోగ్య దేశమును గురించియు, ఆరోగ్యవిధులను నేర్చుకొనుటకు వేరుదేశముయొక్క రాజు తన కుమారుని పంపిన సంగతియు, మొదటి భాగమునందు మీరు చదివియు

న్నారు. తన మంత్రితో యువరాజు ఆ దేశమునకు వెళ్లిన విషయమును, అచ్చటి జనులు వారిని మర్యాదచేసిన సంగతియు, మీకు తెలుసును. యువరాజు ఒక న్యాయాధికారి యింటిలో కొన్ని రోజులు ఉండినదియు, ఆ న్యాయాధికారి కొన్ని ఆరోగ్యచట్టములను—ముఖ్యముగ, కలరా, జ్వరము, మశూచికము, వీనిని మాన్పునట్టియు, ఆటంకపరచునట్టియు చట్టములను—యువరాజునకు చెప్పినదియు మీకు జ్ఞాపకముండవచ్చును.

కొన్ని వారములైన పిదప యువరాజు న్యాయాధికారియొద్ద సెలవుతీసికొని త్వరలో మహారాజు పట్టణమును చేరెను. ఆ మహారాజు తన మంత్రులను మఱికొందరిని యువరాజునకు ఎదురుగ పంపి, తన పట్టణమునకు రమ్మని అతనిని మర్యాదతో పిలచెను. యువరాజును తన నగరులో ఉంచి అతనిని ఎక్కువ దయతో ఆదరించెను.

మరుసటిదినము సోమవారము. ఆ రోజున గొప్ప దర్బారు జరిగెను. యువరాజు తన తండ్రి పంపిన బహుమానములను మహారాజునకు ఇచ్చెను. తన తండ్రిగారిచ్చిన యుత్తరమునుకూడ మహారాజునకు ఇచ్చెను. తన దేశమునందలి జనుల యారోగ్యమును బాగుచేయుటకును, అనేకమందిని చంపుచున్న రోగములు రాకుండు విధమును బోధించుటకును, బుద్ధిమంతులైన వైద్యులలో ఒకరిని పంపమని ఆ యుత్తరమందు యువరాజుయొక్క తండ్రి మహారాజును వేడుకొనెను.

మహారాజునకు యువరాజుమీద మిక్కిలి అనుగ్రహము కలిగెను. తన వైద్యశాస్త్రజ్ఞులందరిని పిలిపించెను. వారు వచ్చినవెనుక వారితో ఇట్లని చెప్పెను:—ఆర్యులారా! నా ప్రజల ఆరోగ్యమును వృద్ధిపరచుటకొరకు మంచి చట్టములను చేసి వానిని వాడుకలోనికి తెచ్చుటకు మీ సహాయమును పొందుటకై అనేక సంవత్సరముల క్రిందట మిమ్ములను పిలిచితిని. పూర్వకాలమునందు మా దేశములో మశూచికము విశేషముగ నుండెను. ఇంచుమించుగ ప్రతివాడును ఎప్పుడో ఒకప్పుడు మశూచికముచే బాధపడుచుండెను. నాలుగైదు సంవత్సరములకొకసారి ఆ భయంకరమగు రోగము దేశమంతను వ్యాపించుచుండెను. నా ప్రజలు—ముఖ్యముగా పిల్లలు—వేలకొలది చచ్చుచుండిరి. చావక తప్పించుకొన్నవారు మిక్కిలి బలహీనులైరి. వారి ముఖములు వికారములయ్యెను. అనేకులు గ్రుడ్డివారైరి.

మనుష్యులకు తగులు రోగములన్నిటిలో మిక్కిలి భయంకరమగు రోగము మశూచికమే. శాస్త్రజ్ఞానమువలన పొందిన మేళ్లలో శ్రేష్ఠమైనది టీకాలపద్ధతి. దీనిని మీరు నా దేశమునందు వాడుకలోనికి తెచ్చితిరి. అది మొదలు మశూచికము నిలిచిపోయినది. ప్రజలందరు ఇప్పుడు రెండుసారులు టీకాలు వేయించుకొనుచున్నారు. కనుక అనేకసంవత్సరములుగ నా రాజ్యమునందు ఎక్కడను మశూచికమువలన తొందరలేదు. నా ప్రజలను మశూచి

కమునుండి కాపాడినందుకు మీకిదివరలో నా కృతజ్ఞతను తెలిపియున్నాను. నా జనుల తరఫున తిరిగి నేను మీకు వందనములను చేయుచున్నాను.

వైద్యులలో ముఖ్యుడు (లేచి మహారాజునకు నమస్కారముచేసి) ఓ రాజా! మాయందు ఎక్కువ దయచూపి మీరు మాకు వందనములను చేయుచున్నారు. విశేష శ్రమతీసికొని, చక్కని చట్టములను చేసినందుకు మీరే స్తోత్రమునకు తగినవారు. ఆ చట్టములను మీరు అమలులోనికి తెచ్చియుండనియెడల మా యాలోచనవలన ఏమి లాభము? మశూచికమునుంచి మన దేశమును ఎట్లు కాపాడినదియు మీరు చెప్పితిరి. కలరా ఎట్లు నిలిచిపోయినదో సెలవిండు.

అందులకు రాజు ఇట్లు జవాబిచ్చెను:—"మంచిది. మీరు అడిగినట్లు చేసెదను. పూర్వకాలము ఈ దేశమందు ఎక్కడజూచినను కలరా అను భయంకరమైన జాడ్యము వ్యాపించియుండెను. భేదములేక పిల్లలును, పెద్దలును, బలములేనివారును, బలవంతులును, ధనవంతులును, బీదవారును ఈ జాడ్యముచే వేలకొలదిగ చనిపోవుచుండిరి. దానినుండి తప్పించుకొనుమార్గము ఒక్కనికిని తెలియకుండెను. జనులందరును అట్టి స్థితిలో తమ కర్మమువలన చచ్చుచున్నామని తలచిరి.

"అయితే మీరు నావద్దకు వచ్చినది మొదలు మురికి నీటివలన కలరా పుట్టుచున్నదని అందరకు మీరు బోధించుచుండిరి. నా రాజ్యమందలి ప్రతి గ్రామమందును

మంచి బావులను కట్టించి ఈ రోగములు రాకుండ జనులను విశేషముగ కాపాడజేసితిని. ఒక గ్రామమునందు ఇప్పుడు కలరా కనుబడినయెడల ఏమి చేయవలెనో జనులకు తెలియును. రోగిని వేరుగ ఉంచుదురు. వమనమువలనను విరేచనమువలనను రోగిదేహమునుండి బయటికివచ్చు పదార్థము ఏ నీటినిగాని ఏ యాహారమునుగాని పొందకుండనటుల చేసెదరు. త్రాగుటకును వంటకును ఉపయోగించు పాత్రములకు కూడ ఈ పదార్థము తాకకుండునటుల చేయుదురు. ఇట్లు చేయుటవలన కలరా ఇతరులకు వ్యాపించదని జనులకు తెలియును. కలరావలన ఇప్పుడు ఎవ్వరికిగాని భయములేదు. ఎప్పుడైన ఒకనికి కలరా తగిలినను ఇతరులకు వ్యాపించదు.

మరియొక వైద్యుడు:—(నిలబడి) ఓ రాజా! మశూచికమును గురించియు, కలరాను గురించియు, మీరు యువరాజునకు తెలియపరచితిరి. అయితే వీనివలన చచ్చు జనులకంటె ఎక్కువ జనులు ఇంకొక రోగమువలన చనిపోవుచున్నారు. ఆ రోగము వీనివలె శీఘ్రముగ చంపదు. కనుక ఆ రోగమును కలరాయంత భయంకరమైనదిగ తలచరు. అది మన్యపు (మలేరియా) జ్వరము. ఆ జ్వరము ఈ దేశమునుండి ఎట్లు తొలగినదియు యువరాజునకు దయచేసి చెప్పుడు.

మహారాజు:—"నీవు పలికినది నిజమే. పూర్వకాలమందు ప్రతియేట వానకాలమున మన్యపుజ్వరము నా రాజ్యమందు

అంతటను వ్యాపించియుండెను. ఈ జ్వరము ఎక్కువగ వ్యాపించియుండిన సంవత్సరములలో రయితులు జ్వరపడి బలహీనులై తమ పొలములను దున్ని విత్తనములను నాట లేకపోయిరి. ఇంతేకాక ఆ జ్వరము అనేకమంది జనులను—ముఖ్యముగా ముసలివారిని చిన్నబిడ్డలను—చంపుచుండెను. అట్టి సంవత్సరములలో ఎంత బాధకలిగెనో, ఎందరు చనిపోయిరో, కనుగొనుటకు వీలులేకయుండెను.

"మీరు ఈ దేశమునకు వచ్చినమీదట జ్వరమువలని హాని తగ్గినది. పర్వతములమీద సింకోనాచెట్ల తోటలు అనేకములను మీరు వేయించినారు. పూర్వకాలమునందు క్వైనాను ఎక్కువ ధరకు విక్రయించుచుండిరి. భాగ్యవంతులు మాత్రము దానిని కొనుచుండిరి. ఇప్పుడో, తనకును తన సంసారమునకును జ్వరమురాకుండ చేసికొనుటకు కావలసిన క్వైనాను ప్రతి బీద రయితుకూడ కొనగలడు. ఇప్పుడు అది మిక్కిలి చవుక అయినది. క్వైనా పుచ్చుకొనుటచే మన్యపుజ్వరమువలన వచ్చు బాధ తప్పునని మన స్కూళ్లలో ప్రతి బాలునికిని తెలియును. ఇంకను మీరు అనేక విషయములను జనులకు బోధించియున్నారు. ఇండ్లయందును గ్రామములందును, ప్రతివస్తువును శుభ్రముగనుంచుటచేతను, ప్రతిరోజును పెంటను, చెత్తను, తీసివేయుటచేతను, నీళ్లవిరేచనము, గ్రహణివిరేచనము, కండ్లకలక మొదలగు రోగములనుండి తప్పించుకొనవచ్చునని జనులకు తెలియును. ధారాళముగా గాలివచ్చుటకు వీలు


కలిగి తేమలేని యిండ్లయందు నివసించుచు, పరిశుద్ధమగు వాయువును పీల్చుచుండినయెడల, క్షయ, రొమ్ముపడిసెము, న్యూమోనియా జ్వరము మొదలగు రొమ్మురోగములు పుట్టవనియు మీరు జనులకు బోధించియున్నారు.

"పైనచెప్పిన మార్గములవలన అనేకమంది చావునుండి తప్పించుకొనిరి. విశేషబాధయు తప్పినది. నా ప్రజల ఆరోగ్యము, బలము, ఐశ్వర్యము, వృద్ధియైనవి. ఈ లాభములు ఎట్లు కలిగినవో నేర్చుకొనుటకు దూరమున ఉన్న నా స్నేహితుడగు రాజు తన కుమారుని మన దేశమునకు పంపియున్నాడు. కావున మీరు ఆ యువరాజును పిలుచుకొనిపోయి, అతనికి ఆరోగ్యవిధులను, ఆరోగ్యచట్టములను బోధించుడు. జనుల యారోగ్యమును క్షేమమును వృద్ధిచేయుటకు మనము చేయుపని అంతయును అతనికి కనపరచుడు."

పాఠము 2.

ఆ రో గ్య దే శ ము.

యువరాజును అతని మంత్రియును ఆరోగ్యపట్టణమందు ఆ రాత్రి బాగుగ నిద్రపోయిరి. మరుసటిదినము మంగళవారము. ఆ రోజున మహారాజుగారి బుద్ధిమంతులగు వైద్యులలో ముగ్గురితో వారు మహారాజుగారి నగరమును చూచుటకు వారు వెళ్లిరి.



మంచి వెడల్పైనట్టియు, వెలుతురు గలిగినట్టియు వీధి.

వీధులకు రెండు వైపులయందును చప్టాలుండెను. ఈ చప్టాలను ఇటికలతో కట్టియున్నారు. ప్రతి వీధికిని రెండు ప్రక్కలందును మురుగు కాలువలు ఉండెను. పట్టణములో ఎత్తైన ప్రదేశములందుండు నూతులలోని నీరు ఎడ్లచే తోడబడి మురుగు కాల్వలలోకి పోవుచుండెను. ఆ నీరు

కాల్వలన్నిటిని కడుగుటకు ఉపయోగమగును. ఈ కాల్వలనుండి నీరంతయు ఒక పెద్ద కాలువలో ప్రవహించి, పిదప పట్టణమునకు దూరముననుండు చెరువులోనికి పోవుచుండెను. అచ్చటనుండు ఆ మురుగునీటిని, బాగుగ దున్నిన వరిపొలములకు పెట్టుచుండిరి. ఈ పొలములందు పంటలు బాగుగ పండుచుండెను. దీనివలన పట్టణ పరిపాలన సంఘము (మ్యునిసిపాలిటీ) వారికి విశేష లాభము వచ్చుచుండెను. పట్టణమందలి మురికిని, చెత్తను, తీసికొనిపోవుటకు ఎడ్లను, గాడిదలను, ఉపయోగించుచుండిరి. వీనికి కావలసిన ఆహారమంతయు పొలములందు పండు పంటల వలననే దొరకుచుండెను.

యువరాజు:—(వీనినన్నిటిని చూపుచుండిన వైద్యులతో) పట్టణమునుండి మురికినీటిని వెలుపలకు తీసికొనిపోవుటకై చేసిన ఏర్పాటు చాలా బాగా ఉన్నది. అయితే ఈ మురుగు కాలువలవలన ఏ బాధయు మీకు లేదా? వీనినుండి కంపువచ్చుచుండదా?

వైద్యులలో ముఖ్యుడు: — ఈ కాల్వలు కట్టినపుడు మొదట వీనివలన శ్రమకలిగెను. అవి బాగుగ పరిశుభ్రపడకపోవుటచే ఆ కాల్వలు పూడిపోయి కంపుకొట్టుచుండెను. అయితే ఇప్పుడు ఏ శ్రమయు లేదు. మ్యునిసిపాలిటీవారు కొందరు నీళ్లవాండ్రను, కొందరు పాకివాండ్రను (పెంటలూడ్చువారు) ఏర్పాటుచేసియున్నారు. ప్రతివానిని కాలువలోని కొంతభాగమునకు జవాబుదారునిగ జేసిరి.

ప్రతి నీటివాడు తన భాగమును నీటితో ప్రతిదినమును కడుగవలెను. ప్రతి పాకీవాడు తనకు ఏర్పఱచియుండు భాగమును ప్రతిదినమును ఊడ్చవలెను. ఈ యేర్పాటులవలన మురుగుకాల్వలన్నియు శుభ్రముగాను చెడువాసనలేకయు ఉండును. మురుగుకాలువలను ప్రతిదినమును నీటితో కడిగి ఊడ్చినయెడల పట్టణమందలి వాయువు శుభ్రముగను, వాసనలేకయు ఉండును. కనుక ఇచ్చటి జనులకు రోగములు విశేషముగ రావు.

యువరాజుయొక్క మంత్రి:—పట్టణమందలి యావత్తు మురికిని చెత్తను ఎట్లు తీసివేయగలరు?

వైద్యుడు:—పాకీవాండ్రు ఈ మురికిని చెత్తను ఊడ్చి ఎద్దుబండ్లలోగాని, ఎడ్లమీదగాని, గాడిదలమీదగాని పట్టణమునకు దూరమగు స్థలమునకు తీసికొనిపోదురు. అక్కడ దానిని అమ్ముదురు. ఇట్లు ఈ మురికిని చెత్తను మ్యునిసిపాలిటీవారు అమ్మి లాభమును పొందుచున్నారు. రయితులు దానిని కొని, తమ పొలములకు ఎరువుగ వేయుదురు. అమ్మకము కాని మురికిని కాల్చివేయుదురు.

యువరాజు:—మా తండ్రి దేశములోని పట్టణములందు అనేకమందికి దేహము పాలిపోయి జబ్బుగా కనబడుదురు. ఇక్కడనో అందరును బలవంతులుగను ఆరోగ్యముగలవారుగను ఉన్నారు.

వైద్యుడు:—పెద్ద పట్టణములలోని వీధులు ఇరుకుగనుండును. ఇండ్లు ఎత్తుగాను క్రిక్కిరిసియుండును. ఒక

యింటివెనుక మరియొక యిల్లు; ఇండ్లు ఒకటితోనొకటి చేరియుండును. ఇట్టి స్థితి క్షయరోగమునకు కారణమగును. వీధులును, ఇండ్లును క్రిక్కిరిసి ఉండుటవలననే పెద్ద పట్టణములలో ఉండు జనులు సాధారణముగా రోగములచే బాధపడుచుందురు.

మంత్రి:—అవును. మీరు చెప్పినది మిగుల నిజము. మా దేశమునందు అనేక పట్టణములందు మీరు చెప్పినప్రకారము ఇండ్లను కట్టియున్నారు. మా దేశమందలి యిండ్లు ఆ ప్రకారము లేవు. ఇంత బాగుగా ఇండ్లను ఎట్లు కట్టించితిరి?

వైద్యుడు:—ఈ పట్టణమును మొదట కట్టినపుడే తగిన జాగ్రత్తను తీసికొనిరి. వీధులన్నిటిని వెడల్పుగనుంచిరి. ఒక వీధిలోని ఇండ్లకును వెనుకనుండు వీధిలోని యిండ్లకును మధ్యను ఖాళీస్థలమునుంచిరి. కనుక ఒక వీధిలోని యిండ్లయొక్క వెనుకటిభాగమును వెనుకనుండు వీధిలోని యిండ్లయొక్క వెనుకటిభాగమును అంటుకొనియుండదు. ఈ ఖాళీస్థలమువలన ఆవరణములకును, తోటలకును కావలసిన వీలు కలిగియున్నది. దీనివలననే ఇండ్లయందలి వెనుకటి గదులుగూడ పొడిగానుండును; వెలుతురు దానియందు నిండియుండును.

ఇండ్లయొక్క ముందుభాగములకుకూడ తగినంత వెలుతురును గాలియును వచ్చుటకు ఒక ఏర్పాటు కలదు. అది ఏమనగా, వీధులయందు మెతుగా యుంటిని కట

గోరిన, నడి శీతకాలమున మధ్యాహ్నమునందు పడు ఆ యింటి నీడ ఆ వీధుల వెడల్పును మించకుండునట్లు యింటిని కట్టవలెను. ఇందువలన వీధి తూర్పు పడమరలగా ఉన్నను, వీధికి దక్షిణవైపుననుండు ఏ యింటి నీడగాని నడి శీతకాలమున మధ్యాహ్నమున వీధికి ఉత్తరపువైపున ఉండు ఇంటి మీదికి తగులదు.


ఇప్పుడు ప్రొద్దుపోయినది. మీరు అలసియుందురు. ఇక ఇంటికి వెళ్లుదము. రేపు ఈ పట్టణమందలి మరియొక భాగమునకు పోవుదము.

పాఠము 3.

వైద్యశాలలు.

మరునాటిదినము బుధవారము. ఉదయమున భోజనమైన తరువాత ఆ వైద్యులు యువరాజును తీసికొనిపోయి పట్టణమందలి ఆసుపత్రులనన్నిటిని అతనికి చూపిరి. కండ్ల రోగములను కుదుర్చుటకు కట్టిన యొక చక్కని ఆసుపత్రికి వారు యువరాజును తీసికొనిపోయిరి.

వైద్యుడు:—చల్లగానుండు కాలమున ఈ యాసుపత్రికి ఈ రాజ్యముయొక్క అన్నిభాగములనుండి రోగులు వత్తురు. వీరి సంఖ్య మిక్కిలి ఎక్కువ. ఈ యాసుపత్రి యందు పనిచేయు వైద్యుడు మిక్కిలి తెలివిగలవాడు. అతడు ఒక్కొక్కనాటి యుదయము ఏబది అరువదిమంది కండ్లపొరలను శస్త్రముచేసి వారి చూపును చక్కపరచును.



ఒక మంచి ఆసుపత్రి.

కొన్ని సంవత్సరములలోపలనే కండ్లపొరలుగల పదివేల మందిని ఆ వైద్యుడు బాగుపరచియున్నాడు. అందువలన అతని కీర్తి ఎక్కువగ వ్యాపించియున్నది.


యువరాజును, మంత్రియు:—ఎంత ఆశ్చర్యము! జనులు ఆ వైద్యునికి ఎంత కృతజ్ఞులుగ నుండవలెను?

యువరాజు: — గ్రుడ్డివాడుగనుండుట ఎంత దారుణమగు సంగతి. కండ్లనుండి పొరను తీసినపుడు రోగికి ఏ హానియు కలుగదా?

వైద్యుడు:—కంటి గ్రుడ్డుమీద వ్యాపించు చర్మమునే పొరయందుము. ఈ చర్మమును వైద్యుడు తీసివేయును. అప్పుడు ఏవిధమైన నొప్పియు రోగికి కలుగదు. సూది గ్రుచ్చుకొన్నంత బాధయైన ఉండదు.

మంత్రి:—అది యెట్లు? యిసుక నలుసైన కంటిలో పడిన యెడల గొప్ప బాధకలుగునే?

వైద్యుడు:—క్లోరోఫారమ్ అను మిక్కిలి విచిత్రమగు ఒక మందున్నది. సర్ జేమ్సు సింప్సన్ అను పేరుగల నేర్పరి



సర్ జేమ్సు సింప్సన్.

యగు ఒక వైద్యుడు ఆ మందును సుమారు అరువది సంవత్సరములకుముందు మొదట వాడెను. ఎవడుగాని ఆ మందును వాసనచూచి, లోపలికి పీల్చినయెడల, వానికి అప్పుడే నిద్రపట్టును. ఆ నిద్రయందు అతనికి ఏమియు తెలియదు. అతనికి స్పర్శజ్ఞానమే యుండదు. అతని కాలిని కోసినను ఏ బాధయు అతనికి తోచదు. కోసిన సంగతియే అతనికి తెలియదు. గ్రుడ్డివానికి ఈ మందునిచ్చి అతను

నిద్రలోనుండగా వైద్యుడు కంటిపొరను తీసివేయును. రోగి మేల్కొనునపుడు పొర యుండదు. నేత్రములను కొన్ని రోజులవరకు జాగ్రత్తగ కట్టుకట్టి యుంచవలెను. తర్వాత వానిని తెరచునప్పటికి అతను బాగుగ చూడగలుగును.

మంత్రి:—కంటిపొరలను తీసివేయునప్పుడు మాత్రమే క్లోరోఫారమ్ ఉపయోగించుదురా?

వైద్యుడు:—అట్లుకాదు. క్లోరోఫారమును కనుగొన్న తరువాత పూర్వమున చేయరాని శస్త్రములు అనేకములను చాలా సులభముగా చేయుచున్నారు.

తర్వాత వారందరు పలుచోట్లకు పోయిరి. వేరువేరు రోగములను కుదుర్చుటకు ఏర్పాటుచేసిన చక్కని ఆసుపత్రులకు వైద్యులు యువరాజును అతనితోకూడ వచ్చిన వారిని తీసికొని వెళ్లిరి.

వైద్యుడు:—ఈ యాసుపత్రులు కట్టినకాలమందు జనులందరు అంత తెలివిగలవారుగాకుండిరి. కనుక వానివలన విశేషలాభము లేకుండెను. జబ్బుపడగానే రోగిని ఆసుపత్రికి తేక రోగి చనిపోవునని తోచినపుడు చికిత్సకొరకు పిలుచుకొని వచ్చుచుండిరి. అట్టి స్థితిలో వైద్యుడు ఎట్టి సహాయమును చేయజాలడు. అటువంటి రోగులు ఆసుపత్రికి ముందుగా వచ్చియుండినయెడల వారి రోగములు సులభముగ కుదిరియుండవచ్చును.


ఇంకొక సంగతి. "నేను అనేకమాసములుగ బాధపడుచున్నాను. నా రోగమును కుదుర్చుటకు మందు నియ్య

నలసినది" అని ప్రతి రోగియు వచ్చి చెప్పుట సర్వసాధారణము. వ్యాధికి తగిన మందును వైద్యుడిచ్చి ఆ మందు అయిపోయినతోడనే మరల మందుకొరకు రమ్మని అతడు చెప్పి పంపుచుండును. అయితే ఆ రోగి ఒక్కపూటకిచ్చిన ఔషధమును మాత్రము పుచ్చుకొని తన రోగము అంతటితో కుదురలేదని మందును మానివేయును. అనేక నెలలుగా జబ్బుగానుండిన రోగి తన రోగము ఒక్కరోజులో కుదురునని తలచుట తెలివితక్కువ. రోగమునకు తగినట్లు కొన్ని వారములు లేక కొన్ని నెలలు మందు పుచ్చుకొనవలెను. అయితే ఇప్పటి జనులందరు చదువుకొన్నవారు. వారికి ఈ విషయములన్నియు తెలియును. కనుక ఈ యాసుపత్రులవలన ఇప్పుడు జనులకు విశేషము మేలు కలుగుచున్నది.

యువరాజు:—చర్మసంబంధమగు వ్యాధులను కుదుర్చుకొనుటకు ఈ యాసుపత్రులకు అనేకమంది వచ్చుచుందురా? మా తండ్రిగారి దేశమునం దనేకమంది చర్మరోగములవలన బాధపడుచుందురు.

వైద్యుడు:—పూర్వకాలమందు ఈ దేశపు జనులు చర్మరోగములవలన బాధపడుచుండిరి. అయితే యిప్పుడు జనులందరు చదువుకొన్నందున సబ్బును ఉపయోగించుచున్నారు. దీనివలన చర్మరోగములు మిక్కిలి అరుదు. ఆ దినములందు సబ్బు ధర అధికముగనుండెను. కనుక నెవ్వరును దానిని వాడినదిలేదు. ఇప్పుడు మహారాజు పట్టణమందు సబ్బు తయారుచేయుటకు అనేక యంత్రశాలలున్నవి. కనుక సబ్బు మిక్కిలి చవుక అయినది. మిక్కిలి బీదవారుకూడ సబ్బును కొని వాడవచ్చును. చర్మము మీద పెరుగు రోగబీజములవలన చర్మరోగములు కలుగును. ఈ బీజములలో అనేకములు సబ్బును వాడుటచే చచ్చును.

తాను చూచినది, విన్నది యువరాజు తన మంత్రితో చెప్పుచుండెను. ఆ వారమున ఇంకొకనాడు అతను వైద్యులను మరల పిలిపించెను.



యువరాజు:—క్వైనాను గురించియు, చెట్లనుండి దానిని తీయు విధమును గురించియు, మీరు నాకు విశేషముగ జెప్పియున్నారు. ఆ చెట్లను నాకు చూపెదరా? మా దేశమందుకూడ వానిని పెంచవలెనని నాకిష్టమున్నది.


వైద్యుడు:—ఆ చెట్లను అక్కడ మీకు సంతోషముతో చూపెదను. అయితే అవి దూరముననున్నవి. అచ్చటికి పోవుటకు కొన్ని రోజులు పట్టును.

మరునాటి ఉదయమున అందరును బయలుదేరి సింకోనా చెట్లు పెరుగు పర్వతములను వారు కొన్నిరోజులలో చేరి ఆవల పర్వతములనెక్కిరి. అచ్చట సింకోనాచెట్లు పెరుగు పెద్ద తోటలను వైద్యులు యువరాజునకు కనబరచిరి. ఆ దేశమునందు మన్యపుజ్వరము రాకుండ జనులను కాపాడుటకు ఉపయోగించు క్వైనా అంతయును ఈ చెట్టు పట్టలనుంచి చేయుదురు. ఆ పర్వతములమీద నున్న ఒక పట్టణమందు ఒక ఆసుపత్రి యుండెను. దేశమునందనేకచోటులనుంచి జనులు ఆ యాసుపత్రికి వచ్చుచుండిరి.

యువరాజు:—ఇది ఏమి ఆసుపత్రి? ఇది కొండలలో నుండుటకు కారణమేమి?

వైద్యుడు:— వెఱ్ఱికుక్కలుగాని నక్కలుగాని కరచిన మనుష్యులు చికిత్సకొరకు ఈ ఆసుపత్రికి వత్తురు. వీరికి ఉపయోగించు మందును చల్లనిప్రదేశమందుమాత్రమే చేయుదురు. కనుకనే ఈ యాసుపత్రి కొండలలో కట్టియున్నారు. వెఱ్ఱికుక్క కరచినవానికి వెఱ్ఱిపట్టి చచ్చునను భయమున్నది.

పూర్వము వెఱ్ఱికుక్క కరచినవానికి వెఱ్ఱిపట్టకుండ కాపాడువిధము లేకుండెను. అయితే ఒక గొప్ప ఐరోపా



డాక్టరు లా. పాశ్చర్.

వైద్యుడు ఆశ్చర్యకరమగు నొక చికిత్సను కనిపెట్టెను. ఈ చికిత్సవలన వెఱ్ఱికుక్కగాని నక్కగాని మరి యితర మృగముగాని కరిచిన వారికి వెఱ్ఱిపట్టదు. అట్టి యాసుపత్రు లిప్పుడు గొప్పదేశములన్నిటిలో ఉన్నవి. ఈ చికిత్సను కనిపెట్టిన మహా వైద్యునిపేరు పాశ్చరు. ఈ యాసుపత్రులకు ఆ వైద్యుని పేరుపెట్టి పాశ్చర్ ఆసుపత్రులు అందురు.

మంత్రి:—వెఱ్ఱికుక్క కరచినవా డేమిచేయవలెను?

వైద్యులలో ముఖ్యుడు:—వెఱ్ఱికుక్కలు కరచినవారి చికిత్సకొరకు గొప్ప దేశములన్నిటిలో 'పాశ్చర్ ఆసుపత్రులు' ఉన్నవి. పంజాబుదేశమందు కసౌలిపట్టణమందు

ఒక యాసుపత్రి యున్నది. చెన్నపురి రాజధానియందు నీలగిరిలో కూనూరు అను పట్టణమందొక యాసుపత్రి యున్నది.

వెఱ్ఱికుక్క ఒకనిని కరచినపుడు వెంటనే గాయము మీద వాత వేయవలెను. తక్షణమే బయలుదేరి నీలగిరి కొండలలోనుండు కూనూరు పట్టణమునకు చికిత్సకొరకు ఆ మనుష్యుడు పోవలెను. అతను బీదవాడుగానుండి ప్రయాణమునకు కావలసిన సొమ్ము లేనివాడుగా ఉన్న యెడల దగ్గరయుండు ఒక మేజస్ట్రేటుయొద్దకుగాని మరి యితర సర్కారు ఉద్యోగస్థునియొద్దకుగాని పోయి చెప్పుకొనవలెను. ఈ చికిత్సకొరకు కూనూరునకు పోలేని బీద వారికి కొంత సొమ్మును ఇచ్చుటకు కొంతమంది మేజస్ట్రేట్లకును సర్కారు ఉద్యోగస్థులకును అధికారము నిచ్చియున్నారు.

తర్వాత మహారాజు పట్టణమునకు అందరును తిరిగి వచ్చిరి. క్వైనాను బిళ్లలుగాచేయు యంత్రములను వైద్యులు ఆ యువరాజునకు చూపిరి. వారు క్వైనాను బిళ్లలుగా కట్టువిధమును చూచిరి. క్వైనాను గ్రామమునందలి జనులకు అమ్ముటకుగాను గుమాస్తాలు పొట్లములు కట్టి పంపుదురు.

యువరాజు:—(వైద్యునితో) జనులకు టీకాలువేయుటకు ఉపయోగపడు రసమునుచేయు ఇంటిని నాకు కనపరచుము.

వైద్యులందరు ఆ యింటిని యువరాజునకు చూపిరి. ఆ యింటియందలి ఒక గదియొక్క గోడమీద ఒక చిత్తరువు వ్రేలాడుచుండెను.

యువరాజు:—ఇది ఎవరి పటము?



డాక్టరు జెన్నర్.

వైద్యుడు:—ఇది కీర్తిపొందిన ఒక ఆంగ్లేయ వైద్యుని పటము. అతని పేరు జెన్నర్. అతను తన నేర్పరితనముచేతను జ్ఞానముచేతను పట్టుదలచేతను టీకాలపద్ధతిని కనిపెట్టెను. మశూచికపు బాధనుంచి తొలగించుకొను మార్గమును అతను మనుష్యులకు నేర్పెను. పూర్వకాలమునందు ఇంగ్లాండుదేశమున అనేకులు మశూచికమువలన చనిపోవుచుండిరి. అయితే డాక్టరు జెన్నరు


గారు కనిపెట్టిన పద్ధతివలన ఆ దేశమునందు మశూచికము నిలిచిపోయినది.

పిదప వారు ఆ యింటిలోపలికి వెళ్లిరి. గేదెదూడలకు టీకాలువేసి వాని చర్మమునుండి రసముతీయుచుండగా వారు ఆ పద్ధతిని చూచిరి. ఈ రసమును శుభ్రముగను నిర్మలముగను చేయుపద్ధతిని వారక్కడ తెలిసికొనిరి. ఈ రసమును తయారుచేయుటకును నిలువచేయుటకును ఉపయోగించు పనిముట్లను, గొట్టములను, ఉష్ణముచే శుద్ధము చేయు విధమునుకూడ వారు పరిశీలించిరి.

అన్నిసంగతులను నేర్చుకొన్నతర్వాత యువరాజు తన తండ్రి దేశమునకు ప్రయాణమగుటకు సిద్ధపడెను. అప్పుడు మహారాజు అతనిని పిలువనంపి అతని తండ్రికి అనేక బహుమానముల నిచ్చెను.

మహారాజు:—కొద్దికాలములో మీ దేశమునకు నా వైద్యులలో నొకరిని పంపెదను. మీ దేశపు జనుల ఆరోగ్యవంతులగుటకు మంచి చట్టములను ఏర్పరుచుట యందు ఆ వైద్యుడు మీ తండ్రికి సహాయపడును. మీ దేశపు జనులయొక్క స్థితిని తెలుసుకొనుటకై ఒక వర్తకుని వేషమువేసికొని అతను మీ దేశమందు ప్రయాణము చేయును. పిదప మీ తండ్రిగారిని దర్శించును. నేను అతనికి ఈ ముద్రనిచ్చెదను. ముద్రపైన ఈ క్రింది సంగతి వ్రాసియుండును. "చీకటికిని, మురికికిని పుట్టిన బిడ్డలు రోగము, చావు అనునవి; ఆరోగ్యము, దీర్ఘమగు ఆయుస్సు

అనునవి వెలుతురునకును పరిశుద్ధతకును పుట్టిన సంతానము." ఈ ముద్రను మీ తండ్రికి అతను కనబరచినపుడు ఇతడే నేను పంపిన వైద్యుడని మీ తండ్రి తెలుసుకొనును.



తన దేశమునకు యువరాజు తిరిగివచ్చుట.

అంతట మహారాజువద్ద సెలవుతీసికొని యువరాజు తన తండ్రి దేశమునకు వెళ్లెను. తన తండ్రి దేశములో ప్రయాణముచేయునపుడు అచ్చటి జనుల అనారోగ్యమును రోగబాధయు చూచి మిక్కిలి దుఃఖపడెను. జనులు అంతగ అనారోగ్యముగ నుండకూడదని అతను ఇప్పుడు తెలిసికొనెను. సులభమగు ఆరోగ్యవిధులు ఆ జనులకు తెలిసియున్నయెడల రోగబాధ తగ్గియుండుననియు కూడ అతనికి ఇప్పుడు తెలిసెను.


తండ్రిగారి నగరునకు అతను వచ్చినతర్వాత మహారాజు పట్టణమందు తాను చూచిన విషయముల అన్నిటిని గురించి తన తండ్రికి తెలిపెను. ఆ దేశమునందు జాడ్యములు ఎందుకు లేవో అచ్చటి జనుల యారోగ్యము ఏ కారణములచే బాగుండెనో ఈ విషయములనుకూడ తన తండ్రికి చెప్పెను.

ఆ మహారాజు త్వరలోనే తెలివిగల తన వైద్యులలో నొకనిని పంపుననియు, రోగములను మాన్పుటకును జనుల ఆరోగ్యమును బాగుపరచుటకును చట్టములను ఏర్పరుచుటయందు ఆయనకు ఆ వైద్యుడు సహాయపడుననియు చెప్పెను. జనులు ఆరోగ్యముకలవారుగనుండి, రోగములనుండి తప్పించుకొనుటకు అవసరమగు ఆరోగ్య నిబంధనలను జనులకు ఆ వైద్యుడు బోధించుననియు చెప్పెను. ఆ వైద్యుడు ఒక ముద్రను రాజునకు కనపరచుననియు ఆ ముద్రమీద "చీకటికిని, మురికికిని పుట్టిన బిడ్డలు రోగము, చావు అనునవి; ఆరోగ్యము, దీర్ఘమగు ఆయుస్సు అనునవి వెలుతురుకును, పరిశుద్ధతకును పుట్టిన సంతానము" అని వ్రాసియుండుననియు గుర్తు చెప్పెను.

పాఠము 4.

వైద్యులు ప్రయాణముచేయుట.

అనేక వారములయిన తరువాత రాజుగారి దేశమునందు ఒక రయితు కొన్ని గేదెలను ఒక గ్రామమునకు దగ్గర



తన గేదెలకు నీళ్లనుపెట్టు ఒక రయితు.

మేపుచుండెను. అప్పుడు చలికాలముగ నుండెను. మధ్యాహ్నము పండ్రెండుగంటలవేళకు ఆ రయితు తన గేదెలకు నీళ్లుపెట్టుటకు ఒక గుంటయొద్దకు వానిని తోలుకొనిపోయెను. గుంటయందు ఒక ప్రక్కన గ్రామములోని స్త్రీలు బట్టలను ఉతుకుచుండిరి. రయితు గేదెలకు నీళ్లుపెట్టుచుండగా ఆ మార్గమున ఒక బాటసారి ప్రయాణముచేయుచుండెను. అతను ఒక యెద్దును తోలుకొని పట్టణములో అమ్ముటకై కొన్ని బట్టలను ఆ ఎద్దుమీద వేసికొని పోవుచుండెను. గేదెలకు నీళ్లుపెట్టినతర్వాత ఆ రయితు

బాటసారిదగ్గరకు పోయి "ఎక్కడికి పోవుచున్నావ"ని అతనిని అడిగెను.

బాటసారి:—మీ రాజుగారి పట్టణమునకు నేను పోవుచున్నాను. చీకటిపడుటకుముందు ఆ పట్టణమును చేరగలనా?

రయితు:—ఇప్పుడు మధ్యాహ్నము దాటినది. చీకటిపడుటకుముందు ఆ పట్టణమునకు నీవు పోజాలవు. ఈ రాత్రి నా యింటియందు దయచేసి విశ్రమింపుము. రేపు ఉదయమున సుఖముగ నీవు ప్రయాణమును చేయవచ్చును.

బాటసారి:— అట్లే కానిండు. మిక్కిలి సంతోషము. మీరు నాయందు చాల దయగలిగియున్నారు. ఉదయమునుంచి నేను ప్రయాణము చేయుచునేయున్నాను. నాకు దాహముగ నున్నది. మంచినీరు ఎక్కడ దొరకునో దయచేసి చెప్పుము.

రయితు:— ఈ గ్రామముననుండు మేమందరము ఈ గుంటనీటినే త్రాగుదుము.

బాటసారి:— ఈ గుంటలో మీరు పశువులకు నీళ్లు పెట్టుచు బట్టలను ఉతుకుచున్నారు. దీనిచే నీరు మురికి అగుచున్నది. ఈ నీరు త్రాగువారికి దీనివలన జాడ్యములు కలుగును. ఇటువంటి నీరు పశువులు త్రాగుటకే పనికివచ్చును.

మురికినీటిబొట్టును చూడుము! సూక్ష్మదర్శిని అనేకరెట్లు ఎక్కువగ దీనిని కనపరచును. చక్కగా జూచిన దీనియందు ఎన్ని పురుగులును, ఎన్ని మురికి బీజములును ఉన్నవో తెలియును. యంత్రములేనిదే నీకివి కంటికి కనబడవు. సూక్ష్మదర్శిని సహాయమువలన మనకు కనబడును. అటువంటి నీరు త్రాగుటకు నీకు ఇష్టమా? నీకు భయము ఏమియు లేదా?

రయితు:—అనేకతరములుగ ఈ నీటిని మేము త్రాగుచున్నాము. దీనివలన మాకు రోగములు రాలేదు.

బాటసారి:—మీ గ్రామమందలి జనులు కలరా, నీళ్ల విరేచనములు, గ్రహణివిరేచనములు, నారికురుపు మొదలగు జాడ్యములవలన బాధపడడములేదా?

రయితు:—ఇచ్చటి జనులు ఈ రోగములవలన విశేషముగ తప్పక బాధపడుచున్నారు.

బాటసారి:— మురికిబట్టల ఉతుకనట్టియు పశువులు చెరచనట్టియు, శుద్ధమైన నీటిని మీ జనులు త్రాగిన వారికి కలరా మొదలగు రోగములు రావు.

రయితు:—ఈ రోగములు రావలసినపుడు వాని వాని ఋతువులందు వచ్చుచుండును. అవి కర్మమువలన కలుగును. కర్మమునుండి తప్పించుకొనుట ఏ మనుష్యుని స్వాధీనము?

బాటసారి:—కర్మమువలన కలుగు రోగము ఏదియు లేదు. ప్రతి రోగమును ఏదో ఒక కారణముచే గలుగును. కారణములు తెలిసికొనిన ఆ రోగముల బాధనుండి చాల వఱకు తప్పించుకొనవచ్చును.

రయితు:—దానిని నేను నమ్మను. కర్మమువలననే రోగములు కలుగునని నాకు నమ్మకము. వానినుండి తప్పించుకొనుటకు మనుష్యులచేతకాదు. అయినను నీకు ఈ నీరు ఇష్టములేదు గనుక ఈ గ్రామమునకు కొంచెముదూరమున ఉన్న బావినీటిని నా కూతురుచే తెప్పించెదను. ఆ బావినీరు పరిశుద్ధమైనది. త్రాగుటకు రుచిగానుండును. మాకు ఈ గుంటనీరు ఇష్టము గనుక మేము దీనిని త్రాగెదము. మీకు ఇది ఇష్టములేదు కాబట్టి దీనిని ఎందుకు మీరు త్రాగవలెను?

దీనికి బాటసారి రయితునకు వందనముచేసెను. ప్రొద్దు అగుచున్నందున పశువులతో వారిద్దరును గ్రామమునకు వెళ్లిరి.

అప్పుడు చలికాలము. రయితు తన గేదెలను యింటిలోనికి తోలుకొనిపోయెను. అతను, తన సంసారము పండుకొను గదియొక్క ఒక చివరను ఆ గేదెల్లను కట్టివేసెను.

బాటసారి:—పశువులుండు గదిలో మీరు పండుకొనుటచేత అవి విడుచు చెడుగాలిని మీరు పీల్చుదురు.

దీనివలన అనేక జాడ్యములు కలుగును. ఇటువంటి గదిలోనుండు వాయువు మనుష్యులు పీల్చదగినదికాదు.

రయితు:—పశువులుండు గదులలోనుండుటయు, నిద్రపోవుటయును, మాకు వాడుక. దీనివలన రోగము ఎట్లు వచ్చునో నాకు తెలియదు. నేను ముందు చెప్పినట్లు కర్మమువలన రోగము వచ్చును. ఇదే నా నమ్మకము.

తర్వాత పశువులకు కావలసిన గడ్డిని ధాన్యమును వేసి ఆ రయితు, తనకును బాటసారికిని వంటచేసెను.

బాటసారి:—నీవు గేదెలకు గడ్డివేసితివి; నీకొరకు అన్నమును వండుకొనుచున్నావు. పశువులు తినుగడ్డిని నీవు తినుటలేదు.

ఇది చెప్పగనే రయితునకు నవ్వు వచ్చెను. (అతడు బిగ్గరగా నవ్వి)—ఏమి? పశువులకువేయు గడ్డిని నేను తినడమా? పశువులకు తగినది గడ్డి. దానిని మనుష్యులు తినినయెడల తప్పక రోగముపుట్టి చనిపోవచ్చును.

బాటసారి:—స్నేహితుడా! కర్మమువలననే రోగము వచ్చునని నీవిప్పుడు చెప్పలేదా? పశువులు త్రాగు నీరు మీరు త్రాగినయెడల రోగము వచ్చునని నేను చెప్పినపుడు రోగములు కర్మమువలన వచ్చునని నీవు చెప్పితివి. పశువులు తీసికొనుటకు తగిన గాలిని మీరు పీల్చినయెడల వ్యాధి కలుగునని నేను చెప్పినపుడు రోగము కర్మమువలననే కలుగునని నాకు తిరిగి చెప్పితివి. అయితే పశువులు తినేగడ్డిని మీరు ఎందుకు తినరని నేను అడిగినప్పుడు రోగములు

వచ్చి మనుష్యులు చచ్చిపోవచ్చునని నీవు పలికితివి. కనుక కర్మమువలననే రోగము వచ్చునని నీవు చెప్పినమాట తప్పు.

రయితు: — అయినను, రోగము కర్మమువలననే కలుగును. రోగమునుండి తప్పించుకొనుట మనుష్యునిచేత గాదు అని నా నమ్మకము.

బాటసారి: — స్నేహితుడా! రోగములు కర్మమువలన రావని నాకు నమ్మకము. రోగమునుండి తప్పించుకొనుటకు తాను తిను ఆహారవిషయములో ప్రతివాడు జాగ్రత్త పడడములేదా? అదేప్రకారము మనము త్రాగు నీటి విషయములో, లోపలికిపీల్చు గాలి విషయముకూడ జాగ్రత్త పడవలెను. రోగములు కర్మమువలన పుట్టును అను నీ నమ్మికను నేను మార్చలేను. అయినను ఈ సంగతిని చెప్పుచున్నాను. జ్ఞాపకముంచుము. ఒకప్పుడు దేశమందంతటను పాఠశాలలను రాజుగారు ఏర్పాటుచేయుదురు. అప్పుడు నీ కుమారులకును మనుమలకును రోగములు కర్మమువలన పుట్టునని నమ్మకముండదు. జాగ్రత్తచే రోగములనుండి తప్పించుకొనవచ్చునని వారు నమ్ముదురు.

రయితుయొక్క పిల్లలలో ఒకనికి ఒక కన్ను గ్రుడ్డిగానుండెను.

బాటసారి:—(పిల్లవాని కన్ను చూపి) అదెట్లు కలిగెను?

రయితు:—మొట్టమొదట కన్ను కొంచెము కలిగెను. ఎక్కువ బాధ లేకుండెను. అందుచే మేము అశ్రద్ధచేసితిమి. అనేకవారములయిన తర్వాత కండ్లకలక ఎక్కువై పుండు

కనబడెను. బాధ ఎక్కువయి కన్ను వాచెను. అప్పుడు రాజుగారి పట్టణమందలి ఆసుపత్రికి బిడ్డను తీసికొనిపోతిమి. అక్కడ ఉన్న వైద్యుడు కంటిని కడుగుటకు కొంచెము మందునీళ్లను ఇచ్చెను. ఆ నీళ్లు అయిపోయిన తర్వాత మళ్లీ రమ్మని వైద్యుడు చెప్పెను. ఆ మందునీళ్లను ఒకసారి ఉపయోగించితిమి. దానివలన కుదురలేదు. మరల ఆ నీళ్లను ఉపయోగింపలేదు.

బాటసారి: — అనేకవారములుగనుండిన కంటిబాధ మందునీళ్లను ఒక్కసారి ఉపయోగించుటవలననే కుదురునని నీవు నిశ్చయముగ తలచియుందువు. అనేకవారములుగ కన్ను జబ్బుగానున్నప్పుడు అది కుదురుటకు కొన్నివారములు పట్టును. ఆసుపత్రికి పిల్లవానిని ముందుగా పిలుచుకొనిపోయియుండినను, మందు ఆరంభించి, తర్వాత కొంతకాలము దానినే వాడుచుండిన పిల్లవాని కన్ను బాగైయుండును.

మఱునాడు ఉదయమున ఆ బాటసారి లేచి రయితు తనకు చేసిన మర్యాదకు అతనికి వందనముచేసి రాజుగారి పట్టణమునకు ప్రయాణమైపోయెను.

ఆ బాటసారి వెళ్లినమీదట ఆ రయితు గ్రామాధికారిని కలిసికొనెను.

గ్రామాధికారి: — నిన్నరాత్రి నీ యింట ఆగిన బాటసారి ఎవడు?

రయితు:—అతడు ఎవడో నాకు తెలియదు. విపరీతమైన మనుష్యుడుగ నుండెను. ఎందువలననగా జాడ్యములు కర్మమువలన పుట్టవు అని అతడు చెప్పెను.

గ్రామాధికారి: — అట్లు చెప్పియున్నయెడల అతడు బహుశః వెఱ్ఱివాడుగా నుండును. రాజుగారి పట్టణమునకు నేను త్వరగా వెళ్లి అచ్చటికి ఒక బాటసారి వచ్చెననియు వానికి వెఱ్ఱి అని నాకు తోచుచున్నదనియు మంత్రితో చెప్పెదను.

అటుపిమ్మట గ్రామాధికారి రాజుగారి పట్టణమున పోయి ఈ కథను చెప్పగా మంత్రికి వినోదము కలిగెను. అతను వెళ్లి ఈ సంగతిని రాజుతో చెప్పెను.

రాజు: — ఆ బాటసారిని పిలిపించి అతను ఎవరో ఎక్కడనుండి వచ్చెనో, కనుగొనెదము.

బాటసారి రాజుగారివద్దకు వచ్చి వారికి మ్రొక్కి అతను తెచ్చిన ముద్రను చూపెను. ఆ ముద్రను రాజు పుచ్చుకొని చూచెను. దానిపైని "రోగము, చావు అను నిద్దరు చీకటికిని, మురికికిని పుట్టిన బిడ్డలు; ఆరోగ్యము, దీర్ఘాయువు ఇవి వెలుతురునకును, పరిశుభ్రతకును పుట్టిన సంతానము" అని వ్రాసియుండెను.

ఈ మాటలను చదువగానే రాజు మిక్కిలి సంతోషించెను. ఎందువలననగా తన ప్రజల ఆరోగ్యమును వృద్ధి చేయు చట్టములను ఏర్పాటుచేయుటయందు సహాయ

ముగ మహారాజు పంపిన వైద్యుడు ఇతడే అని రాజు తెలిసికొనెను. కనుక అతనికి చేయవలసిన మర్యాదలు చేసెను. అతనికి ఒక బసను సిద్ధముచేయుటకు ఉత్తరువు చేసి అతనికి ఉపచారము చేయుటకొరకు నౌకర్లను నియమించెను.

పాఠము 5.

జ్వరమును, దోమలును.

వైద్యశాస్త్రజ్ఞుడు అలసటతీసికొనినతరువాత మరుసటి దినమున రాజు వానిని పిలువనంపెను.

రాజు:—నా ప్రజల ఆరోగ్యమును బాగుపరుచుటకు నేను ఏ పనులను చేయవలెనో చెప్పుము.

వైద్యుడు:—రాజా! మీ దేశపు జనులను బాధపెట్టెడు రోగములయొక్క కారణములను మీరు ముందు చక్కగ తెలిసికొనవలెను. రోగముల కారణములను తెలిసికొన్న తర్వాతనే అవి వ్యాపింపకుండునట్లు నియమములను చట్టములను ఏర్పరుచుటకు మీకు సాధ్యమగును.

జనులుకూడ తమ్ములను బాధించు జాడ్యములయొక్క కారణములను చక్కగ తెలిసికొనవలెను. వీనిని చక్కగ తెలిసికొన్నప్పుడే జాడ్యము వ్యాపింపకుండునట్లు ఏర్పరచిన నియమములను చట్టములను అనుసరించి నడుచుకొందురు. అప్పుడే నియమములయొక్కయు చట్టములయొక్కయు

ఉద్దేశమును ప్రయోజనమును వారు గ్రహింతురు. కనుక ఈ రోగములను గురించి మొదట నేను మీతో మాట్లాడెదను. నేను మీకు చెప్పు సంగతులను మీ దేశపు జనులందరికి వారివారి పాఠశాలలందు బోధించునట్లు చేయవలెను. ఈ రోజున మనము మన్యపుజ్వరమును గుఱించి మాట్లాడుదము.

రాజు:—ఓ వైద్యశాస్త్రజ్ఞుడా! మన్యపుజ్వరవిషయము మీరు మొట్టమొదట ప్రస్తాపించుట ఎంతో మేలైన సంగతి. ఎందువలననగా నా దేశమునందు మిగిలిన రోగములకంటె ఎక్కువమంది మన్యపుజ్వరమువలన చనిపోవుచున్నారు. ఇంతేకాక అనేకవేలమంది జబ్బుపడి వారివారి పనులను చేసికొనలేకున్నారు. ఈ జ్వరము ఎట్లు కలుగుచున్నదో నాకు తెలియచెప్పుము.

వైద్యుడు: — ధాన్యపుగింజలు పొలములలో పెరిగి విశేష ధాన్యమును ఇచ్చుచున్నవి. ఈ ప్రకారము నెత్తురులో పెరిగి వృద్ధియగు సూక్ష్మపదార్థములు కొన్ని యున్నవి. వీనివలననే మన్యపుజ్వరము కలుగుచున్నది.

రాజు:—విత్తనముల చల్లిననేగాని ధాన్యము పండదు. కనుక నెత్తురులోనికి మొదట ఈ సూక్ష్మపదార్థములు ఎట్లు ప్రవేశించుచున్నవో చెప్పుము.

వైద్యుడు:—మొట్టమొదట ఈ సూక్ష్మపదార్థములను దోమలు తెచ్చి మనుష్యుల నెత్తురులో ప్రవేశపెట్టును.

రాజు:—దోమలు వీనిని ఎట్లు ప్రవేశపెట్టును?

వైద్యుడు:—దోమ మనుష్యుని కుట్టినపుడు దాని శరీరములోనుండి ఈ సూక్ష్మపదార్థములు మనుష్యుని శరీరమును ప్రవేశించును.

రాజు: — మన్యపుజ్వరములు దోమలు కుట్టుటవలననే కలుగుచున్నవని నీ యభిప్రాయమా?

వైద్యుడు:—అవును. మనుష్యుని నెత్తురులోనికి ఈ బీజములను తెచ్చునది దోమయే. దోమ కుట్టనియెడల మన్యపుజ్వరము తగులదు.

రాజు: — ఇది నిశ్చయమైనయెడల కొన్ని వేళలందు లెక్కలేని దోమలు కుట్టినను మన్యపుజ్వరము రానందుకు కారణమేమి?

వైద్యుడు:—నీవు అడిగినదానికి కారణమున్నది. కొన్ని విధములైన దోమలుమాత్రమే మన్యపుజ్వరమును కలిగించును. అడవిచెట్లమీదను మొక్కలమీదను ఎన్ని విధములగు పండ్లు ఉండునో అన్నివిధములగు దోమలున్నవి. పిల్లవాడొకడు అడవిలోనికి వెళ్లి చెట్లమీదను మొక్కలమీదను ఉండు పండ్లను కొన్నింటిని తినిన అవి హానికరములు కాకున్న వానికి ఏ జబ్బును రాదు. అయితే మిక్కిలి విషముగల పండ్లుకూడ అడవియందున్నవి. వీనిలో ఒక్క పండును తినినను అతను ఆ తక్షణము జబ్బుపడును. ఈ ప్రకారమే ఒకనిని కుట్టు దోమలు మన్యపుజ్వరమును పుట్టించు దోమలు కానియెడల అత

నికి జ్వరమురాదు; మన్యపుజ్వరమును పుట్టించు దోమలలో ఒక్కటి కుట్టినను జ్వరము తప్పక వచ్చును.

రాజు:—కొన్ని దోమల కాటువలన మన్యపుజ్వరము వచ్చునని ఎవరు కనిపెట్టిరి?

వైద్యుడు: — హిందూదేశమందుండిన ఒక యింగ్లీషు వైద్యుడు ఈ విషయమును కనిపెట్టెను. ఆయన పేరు మేజరు రాస్. ఆయన దోమలనేకములను పట్టుకొని వాని శరీరములను సూక్ష్మదర్శినితో పరీక్షించెను. వానియందు మన్యపు జ్వరబీజములు ఉండెను. అతడు ఈ విషయమును 1898-వ సంవత్సరమునందు కనిపెట్టెను.



సర్ రోనల్డురాస్.

రాజు:—దోమలు కుట్టకుండ ఎవరికిగాని మన్యపుజ్వరము వచ్చునా?

వైద్యుడు:—రాదు. దోమలులేని దేశములందు పుట్టి అచ్చటనే నివసించువారికి మన్యపుజ్వరము ఎన్నటికిని రాదు.

కొన్ని సంవత్సరములకు ముందు ఈ విషయమును గురించి పరీక్షించుచున్న వైద్యులు ఇద్దరు ఇటలీదేశము యొక్క ఒక భాగములో నివసించుటకు వెళ్లిరి. ఆ భాగమందు మన్యపుజ్వరము ఎక్కువగనుండెను. ఆ జ్వరము తమకు రాకుండుటకు క్రింద చెప్పియుండురీతిని జాగ్రత్తగానుండిరి. వారు ఉండు ఇంటియొక్క ప్రతి ద్వారమునకును కిటికీకిని సన్నని తీగెను అల్లించియుండిరి. దోమలు కుట్టని వేళలందుమాత్రము వారు ఇంటివెలుపలకు వచ్చుచుండిరి. ఇంటిచుట్టును దోమలు గుంపులు గుంపులుగా నున్నను ఒక్క దోమైన ఇంటిలోకి పోలేదు. ఈ యిద్దరి వైద్యులను దోమలు ఎప్పుడును కుట్టలేదు. తమ ప్రక్కల ఉండు ప్రతివానికిని మన్యపుజ్వరము వచ్చినను వీరికి ఎప్పుడుగాని ఆ జ్వరము రాలేదు.

రాజు: — అయితే దోమలు కుట్టుటచేతనే మన్యపు జ్వరము ఆ దేశమునందు కలుగుచున్నదని ఆ వైద్యులు నిశ్చయపరచిరా?

వైద్యుడు: — అవును. ఇటలీదేశమునందు దోమలే మన్యపుజ్వరమును పుట్టించినవని వారు నిశ్చయపరచిరి.

వారు ఆ దేశమును విడుచుటకు ముందు కొన్ని దోమలను పట్టి ఇనుపతీగెల పంజరములలో ఉంచిరి. ఈ దోమ

లను ప్రాణముతో ఇంగ్లాండునకు తీసికొనిపోయిరి. అచ్చట ఇవి యొక వైద్యుని, అతని నౌకరిని కుట్టునట్లు చేసిరి. వారు ఇంగ్లాండులోనే ఎప్పుడును ఉండినవారు. అయినను వారిద్దరికి మన్యపుజ్వరము వచ్చెను. ఇంగ్లాండుదేశము నందు ఎప్పుడును మన్యపుజ్వరము రాదు. కనుక ఇటలీ దేశమునుండి తెచ్చిన దోమలు కుట్టుటచేతనే వీరికి జ్వరము వచ్చినది. దీనికి సందేహము లేదు.


పాఠము 6.

దోమలు.


కొన్ని దోమలు కుట్టుటచే మన్యపుజ్వరము కలుగుచున్నదని ఒక ఇంగ్లీషుడాక్టరు ఋజువుపరచిన విధమును ఆరోగ్యనగరమునుంచి వచ్చిన వైద్యుడు రాజుగారికి చెప్పెను. ఆ సంగతిని మీరు వినియున్నారు.

రాజు:—మన్యపుజ్వరమును పుట్టించు దోమలకును ఇతర దోమలకును భేదమున్నదా? దానిని నాకు చెప్పుము.

వైద్యుడు:—అవును. భేదమున్నది. అయితే ఈ విషయములయందు విశేషము పరిచయములేనివారికి ఈ భేదములు సులభముగా కనబడవు. నీకు కనబరచుటకు రెండు దోమలను తెచ్చియున్నాను. వీని పటములను చూడుము. నీకు ఈ రెండు దోమలకుండు భేదము ఏర్పడును.



జ్వరమును పుట్టించు దోమ.



ఏ అపాయమును చేయని దోమ.

ఎడమప్రక్కన కనపరచిన దోమ కుట్టుటచే జ్వరము వచ్చును. రెంటికిని ఆరేసి కాళ్లున్నవిగాని జ్వరపుదోమ మాత్రము నాలుగుకాళ్లమీద నిలిచి మిగిలిన రెండు కాళ్లను పైకి ఎత్తి వంకరలేక నిలుపును. తన తలను క్రిందను ఉంచి నిలుచున్నట్లు అది కనపడును. రెండవదోమ ఏ హానిని చేయదు. అది కుట్టినయెడల జ్వరము రాదు. అది కూర్చొనియున్నది. నిలుచుకొనియుండలేదు. దాని కాళ్లను వెనుకకు వీపుమీదకు ముడుచుకొనియున్నది.

ఇంకొక భేదమున్నది. హానినిజేయు దోమలయొక్క రెక్కలమీద చుక్కలుండును. ఏ హానినిచేయని దోమల రెక్కలమీద చుక్కలుండవు. ఇంతేకాక హానికరమగు దోమలు ఎగురునపుడు ఏవిధమైన శబ్దమును చేయవు. నీకు తెలియకనే అవి నిన్ను కరువవచ్చును. హానినిచేయని దోమలు శబ్దమునుచేయుచు ఎగురుచుండును.

ఈ భేదములను కనుగొనుట కష్టము. అందున చీకటి


యందు మిగుల కష్టము. కనుక అన్ని దోమలును హానికరములని తలచి నీ చేతనగువఱకు వానిని చంపవలెను.

రాజు:—దోమలు ఎక్కడనుండి వచ్చుచున్నవి.

వైద్యుడు:—దోమలన్నియు నీటిలో పుట్టును. ఆడుదోమ నీటిపైన గ్రుడ్లను పెట్టును. ప్రతి చిన్నగ్రుడ్డునుండి ఒక చిన్న పురుగు వెలువడును. ఇది నీటిలో ఈదుచుండును. పదిదినములైనపిమ్మట ఇది దోమగా మారును. నీటిమీద కొంచెము కెరొసైన్ చమురును పోసినయెడల ఈ చిన్న పురుగులన్నియు నశించును. దీనికి కారణమేమనగా కెరొసైన్ చమురు నీటియొక్క పైభాగమునంతయు ఆక్రమించి వాయువును నీటికి తగులకుండ చేయును. అప్పుడు ఈ పురుగులకు ఊపిరితీసికొనుటకు కావలసిన వాయువు దొరకదు. కనుక అవి చచ్చును. ఈ ప్రకారము నీటిమీద ప్రతి పది దినములకు కొంచెము కెరొసైన్ చమురును పోయుచున్నయెడల ఆ నీటినుంచి దోమలు వెలువడవు.

రాజు:—మన్యపుజ్వరబీజములనుగల దోమ కుట్టినపుడే ఆ జ్వరము వచ్చునని నీవు చెప్పితివి. ఈ రోగబీజములు దోమలయందు ఎట్లు వచ్చినవో నాకు చెప్పుము.

వైద్యుడు:—మన్యపుజ్వరముచే బాధపడువానిని కుట్టునపుడు ఈ బీజములు దోమ శరీరములో ప్రవేశించును. కుట్టునపుడు దోమ శరీరమందు ఈ బీజములుండవు; ఆ దోమ ఏ హానిని కలుగచేయదు.



మలేరియా జ్వరబీజములు 600 పర్యాయములు ఎక్కువగా చూపబడియున్నవి.

రాజు:—ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరునెలలలో విశేషముగ మన్యపుజ్వరము ఎందువలన అధికముగ కనబడునో చెప్పుము.

వైద్యుడు:—ఆ నెలలందు మన్యపుజ్వరమును కలుగజేయు దోమలు విస్తారముగ ఉండును. కనుక అప్పుడు మన్యపుజ్వరము ఎక్కువగ ఉండును.

రాజు:—అయితే జలుబువలన మన్యపుజ్వరము రాదా? సాధారణముగ జలుబువచ్చిన కొన్ని గంటలలో మన్యపుజ్వరము తగులుట చూచుచున్నాము. అప్పుడు మన్యపుజ్వరమును పుట్టించు దోమలు లేనికాలముగ ఉండవచ్చును. కనుక జలుబువలన జ్వరము కలుగుచున్నదనియు దోమలు కుట్టుటవలన జ్వరము పుట్టదనియు నాకు తోచుచున్నది.

వైద్యుడు:—అవును. జలుబువచ్చిన కొన్ని గంటలలో జ్వరమువచ్చుట సాధారణమగు సంగతి. అయితే ఆ జలుబు వలన జ్వరబీజములు నెత్తురులోనికి ప్రవేశించలేదు. జలుబు వచ్చుటకుముందే అతని నెత్తురులో ఈ బీజములుండెను. దోమలు కొన్ని నెలలకుముందే ఈ బీజములను ప్రవేశింపజేసియుండును. ఈ దోమలు మనుష్యునియొక్క నెత్తురులో కొన్ని మాసములవరకు చచ్చినట్లు పడియుండుట సహజమే. అప్పుడు ఈ మనుష్యునికి జలుబువచ్చినను లేక అతడు ఎక్కువ అలసటపొందినను నెత్తురులోని బలము తగ్గును. జ్వరబీజములు వృద్ధి అయి వాని శక్తి ఎక్కువగును. అప్పుడు మన్యపుజ్వరము తప్పక తగులును.

రాజు:—అయినను, జలుబువలన జ్వరబీజములు నెత్తురులో ప్రవేశింపవనియు, జ్వరమునకు కారణము జలుబు కాదనియు నీకు నిశ్చయమా?

వైద్యుడు:—ఒకని నెత్తురులో జ్వరబీజములు లేనియెడల జలుబువలన అవి అచ్చట ప్రవేశించవు. ఈ సంగతి నిట్లు తెలిసికొనిరి. ఇంగ్లండుదేశమందు మన్యపుజ్వరమును కలుగజేయు దోమలు లేవు. ఆ దేశమందు పుట్టి అచ్చటనే జీవితకాలమంతయు బ్రతికియుండువారికి చలి వచ్చినను మన్యపుజ్వరము రాలేదు. అయితే హిందూదేశమునుంచి ఇంగ్లాండునకు వెళ్లి అచ్చట నివసించువారికి జలుబు వచ్చిన మీాద మన్యపుజ్వరము తగులుట కలదు. వీరు హిందూ

దేశమునందు ఉండునపుడు దోమలు జ్వరబీజములను వారి శరీరములో ప్రవేశపెట్టి యుండవలెను.

రాజు:—వైద్యుడా, నీ దేహమందు జ్వరబీజములుండి, జ్వరపుదోమ నిన్ను కుట్టిన తక్షణము నన్ను కుట్టినయెడల నాకు మన్యపుజ్వరము వచ్చునా?

వైద్యుడు:—అట్లు కాదు. జ్వరబీజములుగల మనుష్యునికుట్టిన తక్షణమే మరియొకనిని ఆ దోమ కుట్టినపుడు రెండవవానికి జ్వరమురాదు. ఎందువలననగా జ్వరపు దోమలు మొదట దోమ శరీరములో వేలకొలది వృద్ధి కావలెను. ఇట్లు వృద్ధి అగుటకు 8 మొదలు 10 దినములు పట్టును. ఈ కాలము అయినపిదప ఎవనినిగాని ఆ దోమలు కుట్టినయెడల జ్వరము వచ్చును. చలికాలమునందు దోమయొక్క శరీరము మిక్కిలి చల్లగానుండును. కనుక జ్వరబీజములు చలికాలమందు దాని శరీరమందు వృద్ధిపొందవు. అందువలననే చలికాలములలో జ్వరములు తగ్గియుండును.

రాజు:—జ్వరపుదోమ కుట్టి, రోగబీజములను నెత్తురులో ప్రవేశపెట్టగానే మన్యపుజ్వరము తగులునా?

వైద్యుడు:—తగులదు. ఎందువలననగా జ్వరబీజములు ఆ మనుష్యుని నెత్తురులో వేలకొలది వృద్ధియయి పిమ్మట మన్యపుజ్వరమును కలుగజేయును. ఇందుకు రెండు మూడు వారములు పట్టును.

రాజు:—దోమలవలన మన్యపుజ్వరము కలుగునని ఇప్పుడు

నాకు తెలిసినది. ఈ దేశపు జనులందు మన్యపుజ్వరము వ్యాపించకుండ చేయుటకు ఈ జ్ఞానము ఉపయోగమా?

వైద్యుడు:—నిశ్చయముగ ఈ జ్ఞానము చాల లాభకరము. మీ జనులకు ఈ సంగతులను బోధించవలెను. ఇండ్లప్రక్కలను ఎంత నీరు ఉన్నయెడల అంత ఎక్కువగ దోమలుండును. నిలిచిన నీటియందు దోమలు గ్రుడ్లు పెట్టును. కనుక నీరు నిలుచునట్టి కుండలు, తొట్లు, పల్లెములు, విరిగిన పాత్రములు మొదలగువానిని ఇండ్లదగ్గర ఎక్కడను ఉంచకూడదు. నిలకడనీరు లేకయే దోమలు గ్రుడ్లుపెట్టవు. పట్టణములందు ఈ క్రింది జాగ్రత్తలవలన కూడ దోమల సంఖ్యను తగ్గించవచ్చును. ఉపయోగించని నూతులను మూసియుంచవలెను. గుంటల పైభాగమునందు కెరోసైన్ చమురును పోయుము. వీధులందును ఇంటి ముంగిళ్లయందును ఉండు పల్లములలో నీరు నిలవకుండ చేయుము.


రాజు:—దోమల సంఖ్యను తగ్గించుటకు అనేకవిధములున్నవని నీవు చెప్పినందుచే నాకు తెలిసినది. అయినను వానకాలమునందు దోమల సంఖ్య ఎక్కువగ ఉండును. కనుక ఎవడుగాని దోమలు కుట్టకుండా బ్రదుకుట అరుదు. అందుచే మన్యపుజ్వరమునుండి తప్పించుకొను ఆశ లేదా?

వైద్యుడు:—అనేకములైన దోమలు కుట్టినను మన్యపుజ్వరమువలన కలుగు బాధనుండి తప్పక తప్పించుకొను మార్గము ఒకటి ఉన్నది. అది గొప్ప భాగ్యము.

రాజు:—అది ఏది? దానిని చెప్పుము.

వైద్యుడు:—క్వైనాను పుచ్చుకొనుటయే ఆ మార్గము.

పాఠము 7.



అడవియందు తన డేరాలో జబ్బుగా ఉన్న డాన్ లూయి.

క్వైనామందును కనిపెట్టినవిధము.

ప్రొద్దుపోయినందుచే యింటికి వెళ్లి మరునాడు వైద్యుడు రాజుగారియొద్దకు వచ్చెను.

వైద్యుడు:—క్వైనా ఏ విధముగ మొదట కనుగొనిరో దానికి ఈ పేరు ఎందుకు కలిగెనో దేవరవారికి విన్నవించెదను.

అమెరికాఖండమందు పెరూ అను ప్రసిద్ధికెక్కిన ఒక దేశమున్నది. 300 సంవత్సరములకు ముందు అనగా షాజహాను చక్రవర్తి ఢిల్లీ సింహాసనమును ఎక్కి రాజ్యము చేయునపుడు, స్పెయిను దేశస్థులు పెరూ దేశమును జయించి పరిపాలించుచుండిరి. హిందూ దేశమునందు పంజాబు, బంగాళము, మధ్యపరగణాలు మొదలగు రాష్ట్రములున్నవి. దేశమందలి పెద్ద భాగములకు రాష్ట్రములందురు. ఇదే ప్రకారము పెరూ అను పెద్ద దేశమునందు అనేక రాష్ట్రములుండెను. ప్రతి రాష్ట్రమునకును ఒక గవర్నరు ఉండెను. దేశమునంతయు ఒక గొప్ప వైస్‌రాయి (రాజప్రతినిధి), పాలించుచుండెను. మనము మాట్లాడుకాలమునందు చింకోన్ ప్రభువు పెరూ దేశమునకు వైస్‌రాయిగ నుండెను. చింకోన్ అనునది స్పెయిను దేశమందొక పట్టణము. ఈ పట్టణముదగ్గర ఈ వైస్‌రాయిగారికి విశేష భూములుండెను. చింకోన్ ప్రభువు కీర్తిగలవాడు. అతడు ఐరోపా దేశములందలి రాజులనేకులకు స్నేహితుడు. అతని కాలముననే ఈ మందుకు క్వైనాయను పేరు గలిగెను. పెరూదేశము ఒక విషయమునందు హిందూ దేశమువంటిది. ఈ రెండు దేశములందును మన్యపు జ్వరము విశేషముగ నున్నది.

చింకోన్ ప్రభువు వైస్‌రాయిగా నుండినపుడు ఒక రాష్ట్రములో గవర్నరుగా డాన్‌లూయి అనునతడు ఉండెను. తన రాష్ట్రమునందు తరుచుగ తిరుగుచుండుట అతనికి ఇష్టము. అతను తననౌకర్లతో అడవిలోనికి అనేక దినములు ప్రయాణముచేసెను. ఒక రోజున ఇంటికి వచ్చుచుండగా గొప్ప జ్వరమువచ్చి అతను జబ్బుపడెను. ప్రతి మధ్యాహ్నము జ్వరము ఎక్కువగ తగులుచుండెను.

కొన్ని రోజులలో అతడు మిక్కిలి బలహీనుడయ్యెను. సవారిచేయుటకుకూడ శక్తిలేక ఉండెను. ఈ స్థితిలో వారొక పెద్ద గ్రామమునకు వచ్చిరి. అతని నౌకర్లు గ్రామములోనికి వెళ్లి గ్రామాధికార్లను పిలిచిరి.

నౌకర్లు:—ఈ రాష్ట్రముయొక్క గవర్నరు మాతోనున్నారు. వారు జ్వరముతో బాధపడుచున్నారు. ప్రతి మధ్యాహ్నము జ్వరము ఎక్కువగుచున్నది. ఆయన ఇప్పుడు మిక్కిలి బలహీనుడై సవారి చేయజాలకున్నాడు. మా పట్టణమునకు పోవుటకు అనేకదినములు ప్రయాణము చేయవలెను. కావున కూలివాండ్రను పంపి గవర్నరును త్వరగా వారి ఇంటికి తీసికొనిపోవునట్లు ఉత్తరువుచేయుము.

కూలీలను పిలిపించమని గ్రామాధికారి ఆజ్ఞచేసెను. గవర్నరుగారికి ఎట్టి సహాయము కావలెనో కనుగొనుటకు కొందరు గ్రామస్థులతో అతడు వారియొద్దకు వెళ్లెను. డాన్‌లూయిగారున్న చోటునకు వారు వచ్చి

గవర్నరు ఉన్న స్థితిని కనుగొనిరి. ఇంటికి పోకూడదని వారిని ప్రార్థించిరి.

గ్రామాధికారి:—ఈ స్థితిలో మీరు ప్రయాణము చేసిన యెడల మీ జ్వరము కుదురదు. ఇచ్చటనే మీరు కొన్ని రోజులు ఉండవలసినది. కావలసిన ఉపచారమును మేము చేసి మిమ్ములను బాగుపరచెదము. ఈ జ్వరమును కుదుర్చు విధము మాకు తెలియును. ఈ యడవులందు ఒక చెట్టు ఉన్నది. దాని పట్టను తెచ్చి పొడికొట్టి పుచ్చుకొనుడు. ఈ జ్వరము మీకు తిరిగి రాదని దేవరవారికి చెప్పగలము.

డాన్‌లూయిగారి నౌకర్లకు ఈ గ్రామస్థులు మంచి వారని తెలియును. కనుక వారుకూడ గవర్నరుగారిని అచ్చటనే ఉండుమని ప్రార్థించిరి. గవర్నరుగారు అందుకు ఒప్పుకొనిరి. పిదప కొందరు గ్రామస్థులు అడవిలోనికి వెళ్లి చాలా శీఘ్రములో ఎర్రని బెరడును కొన్ని పిడికిళ్లు తెచ్చిరి. కొంత బెరడును ముక్కలుచేసి రోటిలోవేసి పిండిచేసిరి. పిండి మెత్తనైన మీదట దానిని నీటితోకలిపి డాన్ లూయిగారికి త్రాగమని ఇచ్చిరి.

ఆ మందు నోటికి మిక్కిలి చేదుగానుండెను. ఆ మందు పుచ్చుకొన్న కొన్ని గంటలకు అతని తల తిరిగినట్లు తోచెను. మరునాటి మధ్యాహ్నమున జ్వరమువచ్చు సమయమందు డాన్‌లూయీ నౌకర్లు ఎట్లున్నదో చూచుటకు అతని యొద్దకుపోయిరి. గవర్నరుగారికి జ్వరము రాలేదు. ఆయన సుఖముగనుండెను. దీనికి వారు మిక్కిలి ఆశ్చర్యపడిరి.

నౌకర్లు:—భయంకరమగు జ్వరమును ఈ చెట్టు బెరడు మాన్పినది. ఈ మందు చాల మంచిది.

గ్రామాధికారి:—ఈ బెరడును పుచ్చుకొనినయెడల జ్వరము తిరిగి రాదని మేము చెప్పియుండలేదా? కొన్ని వారములవరకు ప్రతి రాత్రియు కొంచెము బెరడును గవర్నరుగారు తీసికొన్నయెడల ఎంతో సుఖపడుదురు.

కొన్ని రోజులలో డాన్‌లూయీకి జ్వరము కుదిరెను. అప్పుడు అతడు గ్రామస్థులను పిలిపించెను.

డాన్‌లూయి:—నాతోకూడ అడవిలోనికివచ్చి ఆ చెట్టును నాకు కనుపరచుము. మరల నేను ఆ చెట్టును చూచునపుడు గుర్తించగలిగియుండవలెను. ఆ చెట్టు చాల ఉపయోగమైనది. ప్రపంచమందుండు అన్ని దేశములలోను మన్యపుజ్వరమునకు మందుగా అది ఉపయోగపడవలెను.

అప్పుడు వారు అడవిలోని చెట్టును గవర్నరుగారికి కనుపరచిరి. గవర్నరుగారు దాని ఆకులను పువ్వులను విశేషముగ కోసిరి. కొంత బెరడునుకూడ ఒలిచిరి. మరల తాము ఆ చెట్లను గుర్తించుటకొరకు వీనిని మచ్చుగా తమతో తీసికొనిపోయిరి. పెరూదేశములోని అడవులలో ఈ చెట్టు తరచుగ పెరుగుచుండును.

కొంతకాలము జరిగినవెనుక పెరూ వైస్‌రాయిగానున్న చింకోన్‌ప్రభువుయొక్క భార్యకు జ్వరమువచ్చి జబ్బుపడెను. ఆమె, చనిపోవునట్లుండెను. దానివలన

చింకోన్ ప్రభువు ఎక్కువ దుఃఖమున మునిగియుండెను. ఈ సంగతి డాన్‌లూయీకి తెలిసి ఆయన మిక్కిలి విచారపడెను. తత్క్షణము అడవిలోనికి తన మనుష్యులను పంపి, ఆ యద్భుతమైన చెట్టుయొక్క పట్టను తెమ్మనెను. తర్వాత ప్రభువుగారి భార్యకు మందిచ్చు వైద్యునకు ఒక యుత్తరము వ్రాసెను. "ఈ బెరడు జ్వరమునకు మంచి మందు" అని ఆ జాబులో తెలియపరచెను. నడచు ఈ యుత్తరమును, కొంచెము బెరడును ఒక దూతచేతికి ఇచ్చి వేగముగ పరుగిడమని ఉత్తరవుచేసెను.

ఆ వైద్యుడు ఉత్తరమందిన వెంటనే కొంచెము బెరడును మందుగా తయారుచేసి చింకోన్ ప్రభువుగారి భార్య కిచ్చెను. మందు పుచ్చుకొన్న కొన్ని గంటలలో జ్వరము నిలిచెను. శీఘ్రములో రోగి సుఖపడెను. చింకోన్ ప్రభువు చాల ప్రసిద్ధిచెందినవారు. ఈ బెరడువలన చింకోన్ ప్రభువుగారి భార్యకు జ్వరము కుదిరెనని తెలియగానే ఈ బెరడు జ్వరమునకు దివ్యమగు మందు అని అందరికిని తెలిసెను.

చింకోన్ ప్రభువు ఐరోపాఖండమునకు మరలి వచ్చినపుడు తనతోకూడ ఈ బెరడును విశేషముగ తెచ్చెను. ఐరోపాకు ఈ మందును తెచ్చుట ఇదియే మొదటిసారి. ఈ చెట్లును, బెరడును చింకోన్ ప్రభువుగారి పేరుచేతనే పిలువ నారంభించిరి. ఈ దినమువరకు వీనిని చింకోనా అందురు. ఈ బెరడునుంచి చేయు మందునకు క్వైనా అని పేరు.

కొన్ని సమయములందు ఈ బెరడును పెరూ బెరడు అని కూడ చెప్పుదురు. పెరూదేశమునుండి దీనిని తెచ్చినందుచే దీనిని అట్లు పిలుతురు. అయితే దీనికి సాధారణముగ వాడు పేరు చింకోనా. ఐరోపాకు ఈ బెరడును చింకోన్ ప్రభువు తెచ్చినారు గనుక దీనికి ఈ పేరు కలిగినది.

వైద్యుడు ఇట్లు ఆ కథను పూర్తిచేసెను.

రాజు:—మన్యపుజ్వరమును క్వైనా ఎట్లు కుదుర్చునో చెప్పుము?

వైద్యుడు:—దేవరవారు మరియొకదినమున నన్ను పిలిపించినయెడల క్వైనావలన మన్యపుజ్వరము ఎట్లు కుదురునో, క్వైనాను ఏ విధముగ తీసికొనవలెనో ఈ విషయములను గురించి మాట్లాడెదము.

పాఠము 8.

క్వైనా జ్వరమును పోగొట్టువిధము.

మరుసటిదినము వైద్యుడు రాజుగారియొద్దకు పోయెను.

రాజు:—(వైద్యుని చూచి) మనుష్యుని నెత్తురులో మన్యపుజ్వర బీజములు చేరినపిదప క్వైనాను తీసికొన్నయెడల దానివలన అతని జ్వరము ఎట్లు కుదురును?

వైద్యుడు:—అతను పుచ్చుకొన్న క్వైనా అతని కడుపులోనుండి నెత్తురులోనికి ప్రవేశించి దానిలోనుండు జ్వరబీజములను చంపును.

రాజు:—జ్వరబీజములన్నిటిని చంపునా?

వైద్యుడు:—అన్నిటిని చంపదు. ఒకడు క్వైనా పెద్ద మాత్రను పుచ్చుకొనిన అతని నెత్తురులోని జ్వరబీజములలో అనేకములను ఆ క్వైనా చంపునేగాని అన్నిటిని చంపజాలదు.

రాజు:—చావని రోగబీజములు హానినేమైన చేయునా?

వైద్యుడు: — అవును. అవి నెత్తురులో వృద్ధిచెంది కొన్నిదినములైనపిమ్మట మన్యపుజ్వరము మరల వచ్చునట్లు చేయును.

రాజు:—అయితే మన్యపుజ్వరమునుండి తప్పించుకొనుటెట్లు?

వైద్యుడు:—కొన్ని వారములు ప్రతిదినమును క్వైనాను పుచ్చుకొన్నయెడల మన్యపుజ్వరము రాకుండ బొత్తిగ నిలచిపోవును.

రాజు: — జ్వరము బొత్తిగ నిలచిపోవుటకు ఎంత క్వైనాను తీసికొనవలెను?

వైద్యుడు:—ప్రతిరోజు 5 గ్రెయినులుగల 3 క్వైనా మాత్రలను పుచ్చుకొనవలెను. ఇట్లు రెండు వారములు పుచ్చుకొనవలెను. పిదప రోజుకు 2 మాత్రలచొప్పున వారమునకు రెండురోజులు పుచ్చుకొనవలెను. ఈ ప్రకారము నాలుగువారములవరకు తీసికొనవలెను. ఇట్లు చేసిన యెడల నెత్తురులోనుండు మన్యపు జ్వరబీజములన్నియు చచ్చును. తర్వాత మన్యపుజ్వరమెప్పుడును రాదు.

రాజు:—దినమందు ఈ మందును ఎప్పుడు తీసికొనవలెను?

వైద్యుడు:—రోజుకు మూడు మాత్రలు పుచ్చుకొన్నపుడు ప్రొద్దున ఒక మాత్రను, మధ్యాహ్నమొకమాత్రను, రాత్రి ఒకమాత్రను తీసికొనవలెను. రోజుకు రెండు మాత్రలు తీసికొన్నపుడు రెంటినీ రాత్రిపూట భోజనమయిన మీద, కొంచెము నీటితో తీసికొనవలెను.

రాజు:—ఆడువాండ్రు ఎంత క్వైనాను తీసికొనవలెను?

వైద్యుడు: — మగవాండ్రు తీసికొనునంత ఆడువాండ్రును తీసికొనవలెను. 5 ఏండ్లకును 10 ఏండ్లకును మధ్య వయస్సుగల పిల్లలు ఉదయమున ఒక మాత్రను రాత్రి ఒక మాత్రను పుచ్చుకొనవలెను. 3 ఏండ్లకును 5 ఏండ్లకును మధ్యనుండు పిల్లలు ఉదయమున సగము మాత్రను రాత్రి సగము మాత్రను పుచ్చుకొనవలెను. చిన్నబిడ్డకు ప్రతి రాత్రి సగము మాత్రను ఇయ్యవలెను. పిల్లలకు పాలతో గాని బెల్లముతోగాని క్వైనాను ఇవ్వవచ్చును.

రాజు:—మన్యపుజ్వరమునునిలుపుటకు క్వైనాను తీసికొనదలచినవారు భేదిమందునుకూడ తీసికొనవలెయునా?

వైద్యుడు:—క్వైనాను పుచ్చుకొనుటకు ముందు భేదికి తీసికొనుట మంచిది. రోజుకు ఒకసారి విరేచనమగునట్లు చేసికొనవలెను.

రాజు: — క్వైనాను వాడునపుడు పుచ్చుకొనవలసిన ఆహారమేది?

వైద్యుడు:—క్వైనాను తీసికొనునపుడు మామూలు ఆహారమును పుచ్చుకొనవచ్చును. జ్వరమున్నపుడు గంజి మున్నగు తేలిక ఆహారమునుమాత్రమే తినవలయును. పాలు, మజ్జిగ పనికివచ్చును. జ్వరమున్నపుడు బలువైన యాహారము జీర్ణముకాదు.

రాజు:— జ్వరమున్నపుడు క్వైనాను పుచ్చుకొనవచ్చునా?

వైద్యుడు:—మన్యపుజ్వరము తగిలిన ప్రతి మనుష్యుడును క్వైనాను పుచ్చుకొనవలెను. జ్వరమున్నను లేక పోయినను దానిని పుచ్చుకొనవలెను. బలువైన యాహారమును తినుచున్నను, తేలిక యాహారమును తినుచున్నను, పాలు దొరకినను, దొరకకున్నను, విరేచనము బాగా అగుచున్నను, కాకపోయినను, దేనినిగాని యోచించక మన్యపుజ్వరమును పోగొట్టుకొనదలచిన ప్రతివాడును క్వైనాను తీసికొనవలెను. మన్యపుజ్వరమునుండి తప్పించుకొనుటకు చేయవలసిన పని యొకటి యున్నది. అది తప్ప వేరుమార్గము లేదు. అది ఏదియనగా క్వైనాను పుచ్చుకొనుటయే.

కాలుచుండు ఇంటిలో ఒకడున్నాడనుకొనుము. వాడు మంటనుండి తప్పించుకొనదలచినయెడల ఇంటిలోనుండి బయటికి పోవలెను. వాడు బీదవాడైనను, భాగ్యవంతుడైనను, బలవంతుడైనను, బలహీనుడైనను, జబ్బుగానున్నవాడైనను, ఆరోగ్యముగలవాడైనను ప్రాణమును కాపాడు

కొనుటకు చేయవలసిన పని యొకటియే. ఇంటిని వదలి బయటికి రావలెను. ఇదేప్రకారము మన్యపుజ్వరముగల ప్రతివాడును క్వైనామందును తీసికొనవలెను. కొందరు రాజులుగా పుట్టుదురు. మరికొందరు రయితులుగా పుట్టుదురు. కాని అందరికిని పుట్టుకయు చావును తప్పవుగదా. ఇదేవిధముగ రాజైనను రయితైనను మన్యపుజ్వరమును కుదుర్చుకొనదలచినవాడు తప్పక క్వైనామందును పుచ్చుకొనవలెను.

రాజు:— క్వైనాను పుచ్చుకొనుటచే మన్యపుజ్వరమును కుదుర్చుకొను మార్గమును నాకు తెలిపితివి. క్వైనామందును తినుటవలన మన్యపుజ్వరమును రానీయకుండ చేసికొనవచ్చునని ఇదివరలో చెప్పితివి. అది ఎట్లు చేయగలదో చెప్పుము?

వైద్యుడు:—ఈ దేశమందు ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలలలో సాధారణముగ మన్యపుజ్వరము వచ్చుచుండును. ఈ నెలలందు దినమునకు రెండు మాత్రలవంతున వారమునకు రెండు దినములు క్వైనాను తీసికొనిన యెడల మన్యపుజ్వరము రాదు.

రాజు:—ఈ మందును తీసికొనుటచే ఆ జ్వరము ఎట్లు రాకుండును?

వైద్యుడు:— దినమునకు రెండు మాత్రలవంతున వారమునకు రెండు దినములు క్వైనా తీసికొన్నయెడల అతని నెత్తురులో క్వైనా ఎప్పుడును ఉండును. మన్యపుజ్వరమువచ్చు కాలమందు జ్వరబీజములను దోమలు

నెత్తురులో ప్రవేశపెట్టినను నెత్తురులో ఉండు క్వైనా వానిని చంపును. కనుక మన్యపుజ్వరము వ్యాపించు కాలమునందు ప్రతివాడును క్వైనాను తీసికొనవలెను. ఇంతేకాక మన్యపుజ్వరము రాకుండుటకు తన సంసారములోని ప్రతివారికిని క్వైనాను ఇవ్వవలెను.

రాజు:—క్వైనా అను మందు ఉష్ణముచేయునని దానిని పుచ్చుకొననివారు కొందరు ఉన్నారు.

వైద్యుడు:—క్వైనా కొంచెము ఉష్ణముచేయు మందు. అయినను ఆ విషయము మనము యోచింప పనిలేదు. మన్యపుజ్వరముచే చచ్చుటకంటె ఉష్ణముచేయు మందును పుచ్చుకొనుట మంచిది. కాలుచున్న ఇంటియందు ఒకడున్నాడనుకొనుము. ఇరుగుపొరుగువారు అతనిని చూచి వెలుపలికి రమ్మని పిలుతురు. “వెలుపల వాన కురియుచున్నది. నా బట్టలు తడిసిపోవును. కనుక బయటికిరాను” అని వాడు చెప్పినయెడల ఎట్లుండును? “ఓ తెలివిలేనివాడా! ఇంటిలోనే ఉండి శరీరమును కాల్చుకొని చచ్చుటకంటె బయటికివచ్చి బట్టలు తడుపుకొన్నను మంచిదికాదా?” అని ఇరుగుపొరుగువారు జవాబు చెప్పరా?

రాజు:—క్వైనామందువలన మనుష్యుడు చిక్కిపోయి బలహీనుడగునని ఈ దేశమునందు కొందరు చెప్పుదురు. ఇది నిజమేనా?

వైద్యుడు:—అది నిశ్చయముకాదు. మన్యపుజ్వరము

ఇంగ్లాండు దేశములో లేదు. అచ్చటనుండి ఈ మందును వైద్యులు తరచుగ వాడుదురు.

రాజు:—ఆ దేశమునందు మన్యపుజ్వరము లేనప్పుడు క్వైనాను ఎందుకు వాడుదురు?

వైద్యుడు:—ఆ దేశమునందు జబ్బుగాను బలహీనులుగాను ఉన్నవారిని ఆరోగ్యవంతులుగాను బలవంతులుగాను చేయుటకు క్వైనాను ఇచ్చెదరు.

రాజు: — క్వైనా ఏ హానినైన మనుష్యునికి చేయ గలదా?

వైద్యుడు:—క్వైనావలన ఏ చెరుపును కలుగదు.

రాజు:—జ్వరబీజములను క్వైనా చంపును. అయినను మనుష్యునికి అది ఏ హానిని చేయకుండుట విచిత్రము కాదా?

వైద్యుడు:—ఇది విచిత్రమైన సంగతి కాదు. సృష్టిలో ఇటువంటి సంగతులు అనేకములున్నవి. ముంగిసను గురించి యోచింపుము. ముంగిస పామునకు భయంకరమగు శత్రువు. పాము కనబడగానే అది దానిని చంపివేయును. అయినను అది మనుష్యునికి ఏ హానిని చేయదు. క్వైనామందుకూడ అట్టిదే. అది జ్వరబీజములకు శత్రువు. అవి దొరకగానే అది వానిని నశింపజేయును. అయినను క్వైనా మనుష్యునికి ఏ చెరుపును చేయదు.

రాజు:—హిందూదేశమందు ప్రతి సంవత్సరము మన్యపుజ్వరము [illegible]

వైద్యుడు:—ఈ దేశమందు ప్రతి సంవత్సరము లక్షలకంటె ఎక్కువమంది మన్యపుజ్వరమువలన చని చున్నారు. వీరు క్వైనా పుచ్చుకొని ప్రాణము కాపాడుకొనవచ్చును.

రాజు:—మా దేశమందలి జనులు మన్యపుజ్వ నుండి ఎట్లు తప్పించుకొనవచ్చునో నాకిప్పుడు తెలిసి అయితే కొన్ని సంవత్సరములుగ అనేకమంది జ ప్లేగువలన చనిపోవుచున్నారు. ఓ వైద్యశాస్త్రజ్ఞుడా! బాధనుండి ఈ దేశపు జనులను ఎట్లు తప్పించవచ్చు నాకు తెలియచెప్పుము.

వైద్యుడు:—దేవరవారు మరియొక రోజున పిలువనంపినయెడల ఈ భయంకరమగు ప్లేగ్ అను రో ఎట్లు కలుగుచున్నదో, దానినుండి జనులను తప్పి మార్గమేదో ఈ విషయములను గురించి తమకు చేసెదను.

S. P. C. K. PRESS, VEPERY, MADRAS—1916.

END OF
TITLE